PLATINUM JUBILEE YEAR
...al Edition @ www.jaminryot.com

...మీన్‌రైతు

...ంచిక :1 | 6.1.200 | శుక్రవారం | 12పేజీలు | విడిప్రతి: రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్, (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే
మీ డి.ఆర్.ఉత్తమ ☆ ☆ ☆ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

పడోట్ల విలువైన వేదాయపాళెం ఆశ్రమ భూమి స్వాహా!

...మ్మెల్యేగారూ – ఏమిటీ దుర్మార్గం?

...మారి ...మార్గం ...ను ... ...రింది. ...ాణం కాని, ... రాజకీయా ...వచనాలను, ... తప్పక ...కార్పొరేషన్ కార్పొరేటర్లు, మరీ ముఖ్యంగా కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎక్కడలేని చిత్తశుద్ధి ప్రదర్శి స్తున్నా ఎన్నికలలో పెట్టిన ఖర్చును వడ్డీల సహా రాబట్టుకోవడానికి, ఆ ప్రచ...నా జరిగినన్ని రోజులు కూడా ఆగ లేక ...తున్నారు వారు. కార్పొరేషన్ ఎన్ని కలు...న ఈ మూడు నాలుగు నెల లలో కార్పొ...రేషన్ ఎంత భ్రష్టు పట్టి పోంది ఈ ...పాటికి నెల్లూరు పౌరుల కంతర్థమై పో...ుంది. ఆ పాపం పండి, కమిషనర్ ఉమాపతి జైలులో సేద దీరి వచ్చాడు కూడా. అంత పెద్ద ప్రమాదం జరిగినా కాంగ్రెస్ కార్పొరేటర్లలో ఏ మాత్రం జంకు కలగడం లేదు; అవినీతి దాహం తగ్గడం లేదు; అక్రమాల యావ తీరడం లేదు. మితిమించిన ఈ అక్రమా ర్జనా ప్రయత్నాలకు పరాకాష్ట – నెల్లూరు దక్షిణ శివారులోని వేదాయపాళెంలో బాల యోగీశ్వర స్వామి ఆశ్రమానికి సంబం ధించిన ఐదెకరాల భూమి దురాక్రమణ.

దాదాపు ముప్పయ్యేళ్ల చరిత్ర వుంది ఈ భూవివాదానికి. వెంకటరమణాజీ అనే బాలయోగి భక్తుడు, ఇక్కడ ఒక ఆశ్రమం కట్టాలనే నెపంతో ఐదెకరాల భూమి ప్రభుత్వం నుంచి తీసుకున్నాడు. 1978లో నెల్లూరు డిఆర్వోగా వుండిన హెచ్‌కె బాబు ఏ కారణం చేతనో రమణాజీకి పట్టా ఇచ్చాడు. అయితే అప్పట్లోనే దానిపై పెద్ద వివాదం చెలరేగింది. ఆ తర్వాత వచ్చిన కలెక్టర్లు దాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవ డానికి ప్రయత్నం చేశారు. 1989లో డి.గుప్తారావు అనే సాధారణ పౌరుడు దీనిపై ప్రభుత్వ ల్యాండ్ రెవెన్యూ కమిషనర్ దగ్గర ఒక అభ్యర్థన దాఖలు చేశాడు. దానిని విచారించిన సిఎల్ఆర్, ఆ పట్టా రద్దు చేశాడు. దానితో 1989 ఏప్రిల్ 24తేది అప్పటి నెల్లూరు ఎమ్మార్వో ఈ భూమిని స్వాధీనం చేసుకుని, అది ప్రభుత్వ భూమి అని ప్రకటిస్తూ ఒక బోర్డు కూడా

తొరవ 12వ పేజీలో



విశాలమైన వేదాయపాళెంలోని శ్రీ బాలయోగీశ్వ...ాలయం భూమి



ఆ భూమిలో జరుగుతున్న అక్రమ భవన నిర్మాణంలో ఒక భాగం

...కంత కోపమెందుకు?

...ర్యదర్శి ... ...త్ర ప్రభుత్వ... అమలు ... ...జెక్టుల ని... ...నీతి జరు... ఇప్పటివ... ...కు లంచా... ...లనం సృ... ...రతి జోరు ...ంగా గగ్గో... ...ఈ ఆరు... ...ంతో ...కినప్పుడు ...యా ...టిల్ ...టి పార్టీల ...డా ప... అరిచాయ, ...వస్తే ప్రతి ...చేస్తూ వచ్చిన ముఖ్యమంత్రి, సిపిఎం నుంచి ఆ ఆరోపణ రావడంతో ఉలిక్కి పడ్డారు.

సిపిఎం కాంగ్రెస్ మిత్రపక్షం; కేం ద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందేది సిపిఎం దయాదాక్షిణ్యాలపైనే. రాష్ట్రంలో కూడా అసెంబ్లీ ఎన్నికలలో సిపిఎం సహ కారం ఎంతగానో ఉపకరించింది. మిత్ర పక్షంగా వుండి ప్రభుత్వాన్ని విమర్శించడం ధర్మం కాదనే మొగమాటంతో ఇంతకాలం ఈ రగడపై మౌనంగా వుండిపోయారు. పైగా రాఘవులు అందరి వలె తొందరపడే రకం కాదు. నీతి, నిజాయితీ, నిబద్ధతలే కాక, నిగ్రహానికి కూడా పెట్టింది పేరా యన. మాట తూలడం అలవాటే లేదు. అయితే ఒకసారి ఒక నిర్ణయానికి వస్తే, మళ్లీ వెనక్కు తిప్పడం ఎవరి తరమూ కాదు. చంద్రబాబు హయాంలో బషీర్‌బాగ్ విద్యుత్ సంఘర్షణకు నాయకత్వం వహిం చింది ఆయనేనన్న సంగతి మర్చిపోకూ

తొరవ 7వ పేజీలో

జైపాల్‌రెడ్డిని అ...క్షగించిన సెక్యూరిటీ

రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి వివి...పిలు వచ్చినప్పుడు సాధారణ పౌరుల...ం, పాత్రికేయులు, చోటా నాయ కులు ...సెక్యూరిటీ సిబ్బంది చేతులలో అవమా...నాలకు గురికావడం అత్యంత సహజం... ఆ అవమానం ఎంత దుర్భరమో కేంద్ర క్యాబినెట్ మంత్రి జైపాల్‌రెడ్డి గారికి అనుభ...వంలోకి వచ్చింది ఇప్పుడు. మూడు రోజుల క్రితం ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హైదరాబాద్ పర్యటన సందర్భంగా, ఆయనకు స్వాగతం చెప్పడానికి అందరితో పాటు జైపాల్ రెడ్డి గారు కూడా విమానా శ్రయానికి వెళ్లారు. కేంద్రమంత్రులను ఎటువంటి గుర్తింపు అడగకుండానే నేరుగా విమానం వరకు అనుమతించడం ప్రోటోకాల్ పద్ధతి. కానీ జైపాల్‌రెడ్డి విమా నాశ్రయం లోపల వివిపి లాంజ్ వద్దకు రాగానే సిఎం సెక్యూరిటీ సిబ్బంది చేతులు

తొరవ 12వ పేజీలో

మర్రి శశిధర్‌రెడ్డి చెప్పిందేమిటి?

ఆంధ్ర వ్యవహారాల ఢిల్లీ పరిశీల కుడు దిగ్విజయ్‌సింగ్ ఆంతర్యం ఏమిటో ఎవరికీ అంతుబట్టడం లేదు. రాష్ట్రంలో ఇటు అసమ్మతి వర్గాలను, అటు ముఖ్య మంత్రి పక్షీయులను సమానంగా పల కరిస్తూ, బుజ్జగిస్తూ ఒక విచిత్ర నాటకం నడుపుతున్నారాయన. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, జంటనగరాలకు త్రాగునీరు వంటి సమస్యల పేరుతో వైఎస్ ప్రభు త్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి చూస్తున్న మర్రి శశిధర్‌రెడ్డి, పి.జనార్దనరెడ్డి తదితరు లను పైకి మందలించి, లోపల భుజం తడుతున్నారాయన. వారు తన వద్దకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి మీద చేసే ఫిర్యాదులను సావధానంగా వినడంతో పాటు, అన్ని తప్పులు జరిగి పోతు న్నాయా అని ఆశ్చర్యం నటిస్తున్నాడట. దానితో, అసమ్మతి కార్యకలాపాలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ వుంది అనే సంతో షంతో వారు తిరిగి వస్తున్నారు. ఆ వెంటనే ముఖ్యమంత్రి పక్షంగా డాక్టర్ కెవిపి రామ చంద్రరావు, బొత్సా సత్యనారాయణ, పిసిసి కేశవరావు వంటి. వారు తనను కలిస్తే, అసమ్మతీయులు మిమ్మల్ని అట్లా ఇబ్బంది పెడితే నేను ఒప్పుకోను, వారి సంగతి నేను చూసుకుంటాను అని బుజ్జ గించి పంపుతున్నారు. దానితో ఆయన ఆంతర్యం ఏమిటి, ఎవరిని సమర్థిస్తు న్నారు, ఎవరి మాటలు నమ్ముతున్నారు అన్న విషయం అర్థం కాక అందరూ తలలు బ్రద్దలు కొట్టుకుంటున్నారు.

ఇదిట్లా వుంటే, మర్రి శశిధర్‌రెడ్డి తన కార్యకలాపాలను రోజు రోజుకు వుధృతం చేస్తూనే వున్నాడు. ముఖ్యమంత్రి పక్షీయులు ఎన్ని హెచ్చరికలు చేసినా ఏ మాత్రం వెనక్కు తగ్గడం లేదు. రాజశేఖర రెడ్డి నన్ను ఇంతకాలం లెక్క చేయలేదు, అసలు నేను అనే వాడిని ఒకడిని వున్నా నన్న సంగతే మర్చిపోయినట్లు నటించారు,

తొరవ 12వ పేజీలో

ఉత్తరక్రియలు



కీ॥శే॥బొల్లినేని వెంకమ్మ గారు

జననం : 1.7.1922

మరణం : 26

నైనం చిన్ధన్తి శస్త్రాణి, నైనం దహతి పావకః।
నచైనం క్లేదయ న్త్యాపో, నశోషయతి మారుతః॥

(ఆత్మను ఆయుధాలు నరకలేవు, అగ్ని కాల్చలేదు, నీరు తడపలేదు, గాలి ఎండబెట్టనూలేదు.)

నిరంతర శ్రమకోర్చి మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు మమ్మల్ని దుఃఖ సాగరంలో ముంచి తిరిగిరాని లోకాలు తరలి వెళ్లా
మాపై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో చిరపదిల పరుచుకుంటాం. దివి నుండి మీ దీవెనలు
సదా మాకు ఉండాలని కోరుకుంటూ... మీ ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో..

కుమారులు :
బొల్లినేని క్రిష్ణయ్య, ME., ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే
బొల్లినేని శీనయ్య, MSc., Ag.
డా॥బొల్లినేని భాస్కరరావు, M.S., DNB.
CT Surgeon

కుమార్తెలు
తాళ్లూరు లలితమ్మ
చప్పిడి పద్మమ్మ

కోడళ్ళు
సుజాత
యమున
రాజశ్రీ

అల్లుళ్ళు
పెంచలనాయుడు
డా॥జనార్థననాయుడు.

మనుమలు - మనుమరాళ్ళు
ఐశ్వర్య
సందీప్ డా॥హరిణి-
అభినయ్, అద్విక్

గిరి- శివమాల
శశాంక్, రోహన్ (మునిమనుమలు)
సురేష్-పద్మజ రాయు జ్యోతి-
సంహిత, శ్రీరిషి అనాష్, శౌర్య (
(మునిమనుమలు)

పెద్దకర్మ : తేది.11.1.2006 బుధవారం మా స్వగ్రామము నెల్లూరు జిల్లా చేజర్ల (మం) మాముడూరు

ముస్లిం రిజర్వేషన్లు

ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్ వసతి కల్పించాలని రాజశేఖరరెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి మరొక అడ్డంకి ఎదురైంది. రిజర్వేషన్ల అమలుపు ఉత్తర్వులను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును నిలుపుదల చేయడానికి సుప్రీం కోర్టు తిరస్కరించింది. అట్లని సుప్రీం కోర్టు ఈ ప్రయత్నానికి పూర్తిగా గండి కొట్టలేదు. రిజర్వేషన్ల సమస్యను సాకల్యంగా పరిశీలించడానికి రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు న్యాయమూర్తులు. రాజ్యాంగ ధర్మాసనం చేసే పని, రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం సమ్మతమా, కాదా అన్న విచారణ జరపడం. రాజ్యాంగంలో ఏ అధికరణలోనైనా అందుకు అవకాశం కన్పిస్తే రిజర్వేషన్లను అనుమతిస్తుంది సుప్రీం కోర్టు. ఆ అవకాశం లేకుంటే అసమ్మతి తెల్పుతుంది.

రాజ్యాంగంలో వసతి వున్నా, లేకున్నా ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం న్యాయం. దేశ జనాభాలో ఆర్థికంగా అత్యంత వెనుకబడిన వర్గాలలో ముస్లింలు కరు. వారి కుటుంబ అలవాట్ల వల్ల కానివ్వండి; మత విశ్వాసాల వల్ల నివ్వండి; ఆచార సాంప్రదాయాల ఫలితం వల్ల కూడా కానివ్వండి... ముస్లిం కుటుంబాలలో నూటికి తొంభై మంది పేదరికంతో అలమటిస్తున్నా నడం నిజం. బ్రిటిష్ పాలకులు రాక ముందు భారతదేశంలో మూడింట ండు వంతుల భూభాగం ముస్లిం పాల కుల ఏలుబడిలో వుండేది. బ్రిటిష్ రాల పెత్తనంలో కూడా వందలాది సంస్థానాలు ముస్లింల ఆధ్వర్యంలోనే డిచాయి. అందువల్ల ముస్లింలలో కొందరు కుబేర స్థాయిలో సంపన్నులైన టు వాస్తవం. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఆ కుటుంబాలు వంటి రిజర్వేషన్లూ అవసరం లేని స్థాయిలో వున్న మాట కూడా నిజమే. యితే మొత్తం ముస్లిం జనాభాలో వారి శాతం చాలా పరిమితం. నూటికి దారు మంది కూడా తేలరు – అటువంటి వారిని లెక్కగడితే. తతిమా ముస్లిం జనాభా అంతా దుర్భర దారిద్ర్యంలో క్రమ్గి పోతున్నది. పేద ముస్లిం టుంబాల పిల్లలలో చదువు సంధ్యలు తక్కువ. చిన్నతనంలోనే ఏదో ఒక పనిలో కుదురుకుని, బ్రతుకుతెరువు చూసుకోక పోతే బ్రతకలేని పరిస్థితి నారిది. అధిక సంతానం, మత పరమైన ఆచారాల పాటింపుకు వ్యయం చేయడం వంటి కారణాల వల్ల ఒక మోస్తరు స్థితిపరులైన ముస్లిం కుటుంబాలు కూడా లేమి కౌగిలిలో చిక్కుకుని పోతున్నాయి. దానితో ఈ వర్గం ముస్లింలు చదువు సాములకు మరింత దూరమై పోతున్నారు.

రాజ్యాంగ నిర్మాతలు రిజర్వేషన్ల విధానం ప్రవేశ పెట్టిన వుద్దేశం – సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజలకు సమాజంలో సమ స్థానం కల్పించడం. అది సిద్ధించాలంటే ఆర్థికంగా, సామాజికంగా ముందు మిగిలిన వర్గాల కంటే కొంచం అధిక అవకాశాలు ఇవ్వక తప్పదు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో మన ప్రభుత్వాలు తమ లక్ష్యాలకు ఎంతో దూరంలో వున్నాయి. చదువుకోవాలనే కోరిక కల్గిన ప్రతి వాడికీ కళాశాలలో చదువు చెప్పే శక్తి ప్రభుత్వ విద్యాసంస్థలకు లేదు; అర్హత కల్గిన ప్రతి వాడికీ వుద్యోగం చూపించే స్తోమత ప్రభుత్వానికి లేదు. ఈ రెండింటికి డబ్బు, పలుకుబడి వుంటే తప్ప పని జరిగే అవకాశం లేదు. ఆర్థికంగా వెనుకబడిన వారు ఈ పోటీని తట్టుకోవడం దుర్లభం. రిజర్వేషన్ల వంటి వసతి ఏదోఒకటి వుండి, సమ స్థాయి కల్గిన వారితో పోటీ పడే అవకాశం వారికి కల్పించడం సామాజిక న్యాయం. అందుకోసమే రిజర్వేషన్ల విధానం మన దేశంలో అమలులోకి వచ్చింది. ఆ దృష్టితో చూసినప్పుడు, ముస్లింలు కూడా రిజర్వేషన్లకు పూర్తిగా అర్హులు అనడంలో సందేహం లేదు.

రాజ్యాంగం రూపకల్పన చేసే సమయంలో ఈ కోణంలో ముస్లింల సమస్య పరిశీలనకు రాలేదు. ఆనాటికి పాలక వర్గాలలో ముస్లింలు కూడా భాగస్వాములు కావడమే అందుకు కారణం. ఆనాటి సామాజిక పరిస్థితుల కారణంగా అంబేద్కర్ వంటి నేతలు సామాజికంగా నిరాదరణకు గురౌతున్న దళితుల విషయం మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. అయితే ఆ తర్వాత ఎన్నో కులాలు, వర్గాలు రిజర్వేషన్ల పరిధిలో చేరాయి. తమ తమ ఆర్థిక పరిస్థితుల గురించి పాలకులకు నచ్చచెప్పగల్గిన వారు, తమ జన సంఖ్యా బలంతో ఓటు రాజకీయం చేయగల్గిన వర్గాలు రిజర్వేషన్ల జాబితాలో తమ పేర్లు చేరేటట్లు ఒత్తిడి చేయగలిగాయి. ఇక్కడ కూడా ముస్లింలు వెనుకబడ్డారు. అందువల్లనే వారి ప్రస్తావన ఇంత కాలం వెలికి రాలేదు.

కేవలం ఓటు రాజకీయం కోసం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారన్నది అన్యాయమైన ఆరోపణ. దేశ జనాభాలో వారి సంఖ్య 15 శాతం వరకు వుంది. నిజంగా వారు ఓటు రాజకీయం చేయాలనుకుంటే, ముస్లింల మద్దతు లేకుండా ఏ పార్టీ కూడా పాలనాధికారం దక్కించుకోలేదు. రాజశేఖరరెడ్డి చేసిన ఉత్తర్వులో ముస్లింలను రాజకీయంగా మంచి చేసుకోవడం అన్న స్వార్థం వుంటే వుండవచ్చు; అంత మాత్రాన, ఆ కారణం వల్ల వారు రిజర్వేషన్లకు అనర్హులు అని వాదించడం సమంజసం కాదు. సమాజంలోని అన్ని వర్గాల వారు సమ స్థాయిలో బ్రతికే అవకాశం కల్పించడమే సాంఘిక న్యాయం అని నమ్మితే, ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం అవసరం. అందుకు తగినట్లుగా రాజ్యాంగ సవరణ చేసి మరీ, ఆ ప్రయత్నానికి కల్గుతున్న న్యాయపరమైన చిక్కును తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత.

జమీన్‌రైతు

6-1-1956

పేజీలు: 12 వెల:0-2-0

నెల్లూరు ముచ్చట్లు

కాంగ్రెస్ సభ్యత్వం

ఈ సభ్యత్వ వ్యవహారం 1951 పరిస్థితులను తలదన్నే విధంగా తయారైంది. దొంగ సభ్యత్వ సృష్టి విశ్వామిత్ర సృష్టిని మించిపోయింది.

జిల్లా కాంగ్రెసుకు చేరవలసిన గడువు 2తేదీగా నిర్ణయించారు. కాని తాలూకా కాంగ్రెస్ సంఘాల నుంచి జిల్లా కాంగ్రెస్‌కు చేరవలసిన గడువు 5తేది వరకు వుండినది. ఈ వ్యత్యాసం వల్ల దొంగ సభ్యత్వ సృష్టికి ఎంతో అవకాశం కలిగి అధికారంలో లేని వర్గాలకు తీరని అపకారం జరిగింది. తాలూకా కాంగ్రెస్ సంఘాల నుంచి జిల్లా కాంగ్రెస్‌కు సభ్యత్వం చేరవలసిన తేది 5గాని, 5తేది వరకు సభ్యులను చేర్చమని గాదు. 5వరకు సభ్యులను చేర్పించే కార్యక్రమాన్ని తాలూకా కాంగ్రెస్ సంఘాలు, తాత్కాలిక కమిటీలు వున్న తాలూకాలలో నిరాఘాటంగా సాగించారు. 2తేది తమ వ్యతిరేక వర్గాలు ఎంత సభ్యత్వం జిల్లా కాంగ్రెస్‌కు సమర్పించినవో చూసిపోయి, దానికి మించే విధంగా వ్యతిరేక ముఠా సభ్యత్వం చేర్పించడం జరిగింది. ఆఖరుకు 3తేది గూడా సభ్యత్వ ఫారాలు నెల్లూరు నుంచి కొన్ని తాలూకాలకు పరుగెత్తినవంటే, సభ్యత్వం చేర్పించుటలో, స్వీకరించుటలో ఎంతనీతి, న్యాయం వుండేది బోధ పడుతుంది.

మంత్రి సంజీవరెడ్డి గారి కార్యక్రమం

ఉప ముఖ్యమంత్రి, నీటి వసతుల

50 శాతం ఏళ్ల క్రితం

సచివుడు నీలం సంజీవరెడ్డి గారు 6తేది మాత్రమే కోట వాకిళ్ల ఏటి ఆనకట్ట శంకుస్థాపనోత్సవం, మోపూరు ఆయుర్వేద నిలయ ప్రారంభోత్సవం, వెంకటగిరి విద్యుద్దీ పోషక్రమణం అధికార కార్యక్రమంలో ఇది వరకు నిర్ణయించబడియుండెను. ఇప్పుడు తెలియడంలో 7తేది మధ్యాహ్నం మేన కూరు ప్రాంతంలో సంచరించి, ఆ మధ్యాహ్నం మేనకూరులో ఆతిథ్యం స్వీకరించి, పిమ్మట వెళ్లతారని తెలుస్తున్నది. అయితే మేము మాత్రం 7తేది ప్రోగ్రామును కూడా గతవారమే ప్రకటించియున్నాము.

రేబాల పట్టాభిరామరెడ్డి గారిపర్వంతి

స్వర్గీయ రేబాల పట్టాభిరామరెడ్డి గారి 5వ పర్వంతి ఈనెల 3తేది వర్ధమాన సమాజం వారి యాజమాన్యాన, విరల్ రావు గారి ఆధ్వర్యాన, జ్ఞాపక బ్రహ్మ అన్నా రెడ్డి బలరామిరెడ్డిగారి అసాధారణ ధారణా ప్రజ్ఞా విశేషాన, విద్వాన్ బడి గురవారెడ్డి గారి ఉపన్యాసాన, తిక్కవరపు రామిరెడ్డి గారు మున్నగు ప్రముఖుల సదస్యాన, ఎలెక్ట్రిక్ రామయ్య కృతజ్ఞతా పద్య సమర్పణాదాన చక్కగా జరిగింది.

'షా' మైన్ లీజు

'షా' 'పల్లిమిట్ట' మైకా గనుల లీజు విషయంలో ప్రస్తుతం తాత్కాలికంగా మాత్రమే లీజు యివ్వబడినట్లు తెలుస్తున్నది. అది ఎందువల్లనో గాని గూడూరులో అన్ని వర్గాలవారు గోగినేని వారికి మైకా లీజు ఇవ్వడాన్ని గూర్చి సంతోషిస్తున్నారు. కూలీ వర్గంలో కూడా ఎక్కువ సంతుష్టి కనపడుతున్నది. ఇందుకు కారణం కొందరు సరిగ్గా బట్వాడాలివ్వక మాసాల కొద్దీ కూలీలను ఏడ్పిస్తున్న కారణంగానే కన్పిస్తున్నది. గోగినేని వారు

తారువ 10వ పేజీలో

ఎ.టి.ఎం.లలో దొంగనోట్లు

ఎటిఎంల ద్వారా డ్రా చేస్తున్నప్పుడు వస్తున్న 500 రూపాయల నోట్లలో దొంగ నోట్లు వుంటున్నాయి. ప్రభుత్వ నిర్వహణలోని బ్యాంకుల ఎటిఎంలలోనే ఇలా వస్తే ఎలా? బ్యాంకు ఆఫీసర్లు ఎటిఎంలలో డబ్బు వుంచే ముందు నోట్లను క్షుణ్ణంగా పరిశీలించమనవి.

నెల్లూరు *ఎస్వీ సత్యనారాయణ*

అసెంబ్లీ వ్యవహారాలు తెలుగులో జరపండి

1966 మే 14తేదీన తెలుగును అధికార భాషగా ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం చేసింది. అయితే ఇటీవల వరకు ఈ విషయం గెజిట్‌లో ప్రచురించక పోవడం వల్ల అమలుకు నోచుకోలేదు. జర్నలిస్ట్ ఎవికె ప్రసాద్ అధికార భాషా సంఘం అధ్యక్షుడైన తర్వాత 2005 సెప్టెంబరు 13న దీన్ని గెజిట్‌లో ప్రచురింపచేశారు. దీంతో పలు ప్రభుత్వ శాఖల్లో కదలిక వచ్చి జిల్లా స్థాయిలో తమ శాఖలకు ఇకపై పాలనా వ్యవహారాలన్నీ తెలుగులోనే జరపాలంటూ ఆదేశాలు పంపాయి. ఇంత జరుగుతున్నా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సురేష్ రెడ్డి గారు ఆంగ్లంలో మాట్లాడడం, సభా వ్యవహారాలను ఆంగ్లంలో నడపడం సరికాదు. ఈ విధంగా చేయడం తెలుగు వారిని అవమానించినట్లే. ఇకనైనా సురేష్ రెడ్డి గారు శాసనసభా వ్యవహారాలను తెలుగులో నిర్వహిస్తే బాగుంటుంది.

నెల్లూరు *ఎన్.దశరథరామయ్య*

వ్యవసాయాధికారులపై చిన్నచూపు

వ్యవసాయ శాఖలో కీలక పాత్రను పోషించే గ్రేడ్-2 వ్యవసాయ విస్తరణాధికారుల వేతన స్కేలును జూనియర్ అసిస్టెంట్ స్కేలుతో సమానంగా కమిషన్ నిర్ధారించడం దురదృష్టకరం. జూనియర్ అసిస్టెంట్ వుద్యోగానికి కనీస విద్యార్హత ఇంటర్మీడియట్. వ్యవసాయ విస్తరణాధికారులు అగ్రికల్చరల్ బియస్సీ చదివినవారు. వీరికి 4825-10845 స్కేలు ఇవ్వడం బాధాకరం. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో వ్యవసాయ శాఖలో కీలక పాత్ర పోషించే వారి పట్ల చిన్నచూపు తగదు. స్కేళ్లలోని లోపాలను సరిదిద్దడానికి ఆర్థిక శాఖ ప్రభుత్వ సలహాదారుని ఆధ్వర్యంలో ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ అయినా జరిగిన తప్పును సరిదిద్దాలి.

నెల్లూరు *ఎ.సుధాకరరావు*

జనవాణి

ఇస్లామిక్ న్యాయమే పరిష్కారం

దేశంలోని అన్ని వ్యవస్థల్లో లంచగొండితనం ఎక్కువై పోయింది. అత్యున్నతమైన చట్టసభల్లోని సభ్యులు లంచం కోసం దిగజారడం బాధాకరం. ఈ వ్యవహారమై గమ్మునుండి పోతే ప్రజాస్వామ్య వ్యవస్థే కుప్పకూలిపోతుంది. దేశంలోని అన్ని వ్యవస్థలు ఒక గాటిన నడవాలంటే అధ్యక్ష పాలన పరమోత్తమం. నేరగాళ్లు, దోపిడీ దొంగలు, ప్రజా ధనాన్ని దిగమింగిన వ్యక్తులు, లంచగాళ్లకు ఇస్లామిక్ సూత్రాల నుగుణంగా శిక్షలు విధిస్తే తప్పు చేయను భయపడతారు.

నెల్లూరు *వావిలాల అరుణాచలం*

భానుమతి లేని లోటు తీర్చలేనిది

మహానటి భానుమతి మరణం తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు. భానుమతి బహాముఖ ప్రజ్ఞాశాలి. క్రమ శిక్షణకు మారుపేరైన నటి. నిండైన ఆత్మ విశ్వాసం గల అతివ. నటి, గాయని, రచయిత, నిర్మాత, దర్శకురాలిగా ఆమెకు సాటి వచ్చేవారే లేరు. అగ్రనటుడు ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు ఆమె ముందు నటించను భయపడేవారంటే భానుమతి ఎంతటి గొప్ప నటినో అట్టే అర్థం చేసుకోవచ్చు. ప్రేమ వివాహం చేసుకొన్న భానుమతిని ఒక సినీ సామ్రాజ్ఞిగా అభివర్ణింపవచ్చు.

నెల్లూరు *వాస్తు రామచంద్ర*
బి.శ్రీమన్నారాయణ

పోలీసులకు ఉదాసీనం పనికిరాదు

ఆదిలాబాద్ జిల్లా కోటపల్లి మండలం లక్ష్మీపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు దేవుసాని గంగాభవానిని, జోగు సతీష్ ప్రేమ ఉన్మాదంతో దారుణంగా హత్య చేశాడు. ఆ తర్వాత సతీష్ ప్రజల చేతిలో హతుడయ్యాడు. గంగాభవాని తనకు రక్షణ కల్పించాలని అప్పటికే రెండు పర్యాయాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు వెంటనే స్పందించి సతీష్‌ను అరెస్ట్ చేసి వుంటే ఇంతదారుణం జరిగి వుండేది కాదు. ఈ హత్యకు పోలీసులను కారకులుగా చేసి శిక్షించాలి.

నెల్లూరు *సిహెచ్ యానాదయ్య*

వెంకటగిరి పోలీసు దోపిడీ

వెంకటగిరి పోలీసులు ద్విచక్ర

తారువ 10వ పేజీలో

CAR ZONE
మీ కార్లకు కావాల్సిన A to Z ఎక్స్‌ట్రా ఫిట్టింగ్స్‌తో పాటు Sun Control Film, ఆడియో సిస్టమ్స్, సెంట్రల్ లాకింగ్, Power Windows, Company Seat Covers సరసమైన ధరలకే లభించును.
Current Office Centre, Opp: Andhra Bank, Dargamitta, Nellore. Ph: 5529991, Cell: 94406 91303

నెల్లూరు సంగతులు

ఆటోవాలాల్లో దొంగోళ్లు

నెల్లూరు నగరంలో ఆటోలు తోలే వ్యక్తుల్లో కొడీలు, దొంగలు, పోకిరీలు, సంఘ విద్రోహ శక్తులు బాస్తి. ఇటువంటి వ్యక్తులలో కొందరు ఆటోలో ఎక్కిన మహిళలను అదను చూసి కత్తులతో బెదరించి దోచుకొనే స్థాయికి ఎదిగారు. ఇటువంటి ఒక ముఠాను బాలాజీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద 1.25 లక్షల రూపాయల విలువ చేసే బంగారు నగలను స్వాధీనం

పట్టుబడ్డారు

చేసుకొన్నారు. ఐదు మందితో కూడిన ఈ ఆటో డ్రైవర్ల ముఠా గత మూడు నెలల నుంచి ఆర్టీసి, ఆత్మకూరు బస్టాండ్‌ల వద్ద ఆటోలు పెట్టుకొని వేచి వుంటారు. ఒంటరిగా బస్సు దిగిన మహిళలను ఆటో అంటూ వెళ్లి తక్కువ ఛార్జి అని చెప్పి ఎక్కించుకొంటారు. వెళ్లిన ప్రాంతానికి ఆటో తీసుకెళ్లకుండా పెట్రోల్ పట్టించుకోవాలనో, ఆ ప్రాంతంలో పోలీసులున్నారనో, దగ్గర దారనో

తొరవ 11వ పేజీలో

కేటుగాళ్లు ఈ కార్పొరేటర్లు

నెల్లూరు కార్పొరేషన్ కార్పొరేటర్లుగా ఎన్నికైన పలువురు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరిచి ప్రతి పనికి ఒక రేటు విధించి తమ దగ్గరకు వచ్చిన వారి నుంచి వసూలు చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన సీనియర్ కార్పొరేటర్ల హైక్లాస్ వసూళ్ల ఒక రకమైతే; విజయ మహల్ సెంటర్, మైపాడు గేటు, వెంగళ రావునగర్ ప్రాంతాల్లో గెలిచిన జూనియర్లు గలీజు వసూళ్లు చేస్తున్నారు. తమ ప్రాంతంలో నివసించే వారికి ఇంటి పట్టా ఇప్పించను రెండు వేలు తీసుకొంటున్నారు. హౌసింగ్ బోర్డులో ఇళ్ల కోసం దరఖాస్తు పెట్టేందుకు 500 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. ఇళ్లు మంజూరయ్యాక విడుదలయ్యే 40వేల రూపాయల్లో ఐదు వేలు ఈ కార్పొరేటర్లు పుచ్చుకొంటున్నారు. ఇటీవల భారీ వర్షాలకు ఇళ్లు కోల్పోయిన వారికి 2500, పాక్షికంగా దెబ్బ తిన్న వారికి 1500 రూపాయలు, కిరోసిన్, బియ్యం ప్రభుత్వం మంజూరు చేసింది. వెంగళరావునగర్ ప్రాంతంలో అసలు ఈ డబ్బు పంపిణీ చేయకుండానే రెవెన్యూ అధికారులు, కార్పొరేటర్ కలిసి స్వాహా చేసేశారు. విజయమహల్‌గేటు ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించే కార్పొరేటర్ ఏదైనా కట్టడం

తొరవ 11వ పేజీలో

దారిద్ర్యంలో పొదుపులక్ష్మి

అధికారులు, బ్యాంకర్లకు సమన్వయం కొరవడడంతో నగరంలోని పొదుపులక్ష్మి గ్రూపులు ఆర్థిక ప్రగతి కోసం నానా తిప్పలు పడుతున్నాయి. ఈ గ్రూపుల్లోని సభ్యులను అవసరమొచ్చినప్పుడు సభలు, సమావేశాలు, ప్రభుత్వ పథకాల ప్రచారానికి వాడుకోవడమే తప్ప వీటి ఆర్థికాభివృద్ధికి తోడ్పడే వారే లేకుండా పోయారు. నగరంలోని పొదుపులక్ష్మి గ్రూపులు కోట్లాది రూపా

ఆదుకొనేవారెవరు?

యల పొదుపు చేసినా దీనికి అనుగుణంగా బ్యాంకర్ల సహకారం లభించక ఎదుగుబొదుగు లేకుండా పడివున్నాయి. తాము పొదుపు చేసిన మొత్తం మినహా సహాయక ఆర్థిక వనరులు లేకపోవడంతో చిన్నపాటి పరస్పర రుణాలకే పరిమితమవుతున్నారు. ఏదైనా వ్యాపారమో, వ్యాపకమో ప్రారంభించాలంటే గ్రూపు నుంచి లభించే కొద్దిపాటి రుణం చాలక సభ్యులు

తొరవ 11వ పేజీలో

ఎ.సి.బి. దడదడలు

నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ చార్లెస్ ఉమాపతి ఎసిబి అధికారుల చేతికి చిక్కాక కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేసే అధికారుల వెన్నులో చలి మొదలయ్యింది. వలువురు అధికారులు సెలవులు పెట్టి హైదరాబాద్ మునిసిపల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద తిష్టవేసి ఏదో విధంగా బదలీలకు పావులు కదుపుతున్నారు. దీనికి గాను పెద్ద మొత్తంలో లంచాలను డైరెక్టరేట్ అధికారులకు ఎర చూపిస్తున్నట్లు తెలిసింది. రాజకీయ నాయకుల అండ చూసుకొని గతంలో ఎప్పుడూ తెగబడని విధంగా కార్పొరేషన్ అన్ని స్థాయిల్లోని

తొరవ 11వ పేజీలో

కబ్జాదారులే దర్జారాయుళ్లు

నెల్లూరు నగరంలో ప్రభుత్వ స్థలాల కబ్జా యథేచ్ఛగా జరిగిపోతూంది. కార్పొరేషన్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన స్థలాలను భూబకాసురులు ఒక పథకం ప్రకారం ఆక్రమిస్తున్నా పట్టించుకొనే వారు లేకుండా పోయారు. ఆక్రమించుకొన్న ఇరిగేషన్, రెవెన్యూ స్థలాలకు ఐదారు నెలల్లో పట్టాలు సృష్టించుకొంటున్నారు. కార్పొరేషన్‌కు చెందిన 10 కోట్ల రూపాయలకు పైగా విలువైన స్థలం దురాక్రమణలకు గురయ్యిందని ఒక అంచనా. ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో సర్వేపల్లి కాల్వ తూర్పు వైపు కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలకు చెందిన స్థలాల్లో దర్జాగా ఇళ్లు కట్టుకొని జల్సాగా వుంటున్నారు. ఈ స్థలం విలువ కోట్లలో వుంటుంది. వహాబ్‌పేట

(దురాక్రమణల జోరు)

– మద్రాస్ బస్టాండ్ మీదుగా వెళ్లే ఇరిగేషన్ కాల్వను దురాక్రమించి పెద్ద పెద్ద భవంతులు కట్టేశారు. దీనిపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లినా ఫలితం లేకుండా పోయింది. పాగతోట ప్రాంతంలో ఇరిగేషన్ కాల్వలు దురాక్రమించేశారు. బారకాసు లంగర్‌ఖానా ప్రక్కన ఎంతో విలువైన 50 అంకణాల కార్పొరేషన్ స్థలాన్ని రాజకీయ నాయకుల అండదండలతో ఆక్రమించేశారు. స్టోన్‌హౌస్‌పేట, మద్రాస్ బస్టాండ్, జిల్లా కోర్టు ప్రాంగణం, నిప్పో ఫ్యాక్టరీ ప్రాంతాల్లో గుడులు, మసీదుల పేరిట ప్రభుత్వ స్థలం ఆక్రమణలకు గురయ్యింది. పడారుపల్లి, రామచంద్రా రెడ్డి నగర్, కొత్తూరు ప్రాంతాల్లో రెవెన్యూ భూములను వలువురు ఆక్రమించు

తొరవ 11వ పేజీలో

డ్రగ్ స్టోర్ ఎందుకండీ?

జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలకు అవసరమైన మందులు సెంట్రల్ డ్రగ్ స్టోర్ ద్వారా సరఫరా కాకపోవడంతో ఆస్పత్రులకు వెళ్లే రోగులు బయట కొనుగోలు చేయక తప్పడం లేదు. దీంతో చికిత్స కోసం ప్రభుత్వాస్పత్రులకు వెళ్లే పేద, మధ్య తరగతి ప్రజలు మందుల కోసం అల్లాడవలసి వస్తుంది. జిల్లాలోని 46 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, పది ప్రభుత్వాస్పత్రులు, వైద్య విధాన పరిషత్ నేతృత్వంలో నడిచే మరో ఆరు ఆస్పత్రులు, పది అర్బన్ సెంటర్లకు సెంట్రల్ డ్రగ్ స్టోరు నుంచి మందులు సరఫరా అవుతాయి. 220 రకాల

తొరవ 11వ పేజీలో

కృతజ్ఞతాభివందనములు




శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి
ఎమ్మీ, విశాఖపట్నం



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి
రాష్ట్ర విద్యాశాఖా మంత్రి




శ్రీ పట్రా ప్రకాశరావు
శాసనసభ్యులు, గూడూరు



శ్రీ ఎల్లసిరి గోపాలరెడ్డి
డిసిసి అధ్యక్షులు, నెల్లూరు

గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా నా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు. ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, హితులు, రైతు నాయకులకు

నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు.



యరటపల్లి జానకిరామిరెడ్డి
గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛేర్మన్

జిల్లా వార్తలు

కరెంట్ తీగల దొంగలెవరు?

ఉదయగిరి నియోజక వర్గంలో విద్యుత్ తీగలు చోరీకి గురికావడం సర్వసాధారణమై పోయింది. దొంగతనాలకు అడ్డు కట్ట వేయడంలో విద్యుత్ శాఖ, పోలీసులు విఫలమయ్యారు. గడిచిన నాలుగేళ్లలో సుమారు అరకోటి విలువ చేసే విద్యుత్

విద్యుత్, పోలీస్ శాఖల మౌనముద్ర

తీగలు మాయమయ్యాయంటే పరిస్థితి ఏ విధంగా వుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా వరికుంటపాడు, వింజమూరు, ఉదయగిరి మండలాల్లో చోరీలు ఎక్కువగా సాగుతున్నాయి.

తొరువ 8వ పేజీలో

రైల్వేలో కంకర కిరికిరి

జిల్లాలో తుఫాను, వరదలకు దెబ్బతిన్న రైల్వేట్రాక్ రిపేరు పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై పట్టాల మధ్య పనికిమాలిన కంకర వాడుతున్నారు. వర్షాలకు ట్రాక్ బాగా దెబ్బతిన్న అల్లూరు రోడ్డు- కావలి మధ్య పట్టాలకు ఇరు ప్రక్కల పోసేందుకు 58 వేల ఘనపు టడుగుల కంకర సరఫరాకు టెండర్లు పిలిచారు. క్రషర్ల ద్వారా పగులగొట్టిన 40-50 మిల్లీమీటర్ల సైజులో వుండే కంకరను ఈ పనికి ఉపయోగించాలి. అయితే కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై కూలీలు పగులగొట్టిన కంకరను పట్టాల ప్రక్కన పరవను సిద్ధమవుతున్నారు. చేతితో పగులగొట్టిన కంకరకు క్రషర్ ఉపయోగించి తయారు చేసిన కంకరకు మధ్య రేటు, సైజులోనూ వ్యత్యాసం వుంటుంది. చేతితో పగులగొట్టిన కంకర ఘనపుటడుగు 200 రూపాయలుంటే, క్రషర్ బ్రోకన్ మెటల్ 50రూపాయలు చేస్తుంది. పట్టాల మధ్య పరిచే కంకర 20 ఎంఎం సైజుకు తగ్గకుండా 60 ఎంఎం సైజుకు మించ కుండా వుండాలి. ఘనపుటడుగు 400 రూపాయలకు కంకరను సరఫరా చేస్తా మని ముందుకొచ్చిన కాంట్రాక్టర్లు దీనిలో 50 శాతానికి పైగా చేతితో పగులగొట్టిన దాన్ని వాడుతున్నారు. పైన నాణ్యమైన

తొరువ 8వ పేజీలో

కిరోసిన్ కటకట

కావలిలో చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్న వస్తువుల పంపిణీ ప్రైవాధీనమయ్యింది. కొత్త రేషన్ కార్డులకు ఇప్పటి వరకు సరకులు పంపిణీ చేయలేదు. ఈ వారంలో కొత్త కార్డుల వారికి కిరోసిన్ పంపిణీ చేయాలని పాత కార్డుల వారికి

కావలీయుల పాట్లు వర్ణనాతీతం

కోత పెట్టారు. అదేమంటే తుఫాన్ కోటాలో పాత రేషన్ కార్డులకు ఉచితంగా కిరోసిన్ ఇచ్చామని సర్ది చెబుతున్నారు. ఇటీవల పంపిణీ చేసిన కూపన్ల ప్రకారం తెల్లకార్డుదారులకు 10 లీటర్ల కిరో

తొరువ 8వ పేజీలో

కావలి కమిషనర్ బదలీ?

కావలి మునిసిపల్ కమిషనర్, పాలకవర్గానికి పొడగిట్టక పోవడంతో పరిపాలన స్తంభించి పోయింది. కమిషనర్ మూర్తి కాస్త ముక్కుసూటి మనిషి. ఛేర్మన్, అధికార పార్టీ కౌన్సిలర్లు వచ్చి అడ్డదిడ్డమైన పనులకు నిధులు మంజూరు చేయమని, చెక్కులపై సంతకాలు పెట్టమనడంతో ఆయన అలా చేయనని ప్రకటించారు. దీంతో ఆయన్ను బదలీ చేయించాలని అధికార పార్టీ నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇది తెలుసుకొన్న కమిష

తొరువ 7వ పేజీలో

గూడూరు గ్యాస్ కష్టాలు తీరేనా?

గూడూరు సాయి గ్యాస్ ఏజన్సీ అవినీతితో వినియోగదారులు నానా అగచాట్లు పడుతున్నారు. గ్యాస్ పంపిణీలో రోజుకోరకంగా ప్రవర్తిస్తూ, వివిధ ప్రయోగాలు చేస్తూ ప్రజల్ని విసిగిస్తున్నారు. ప్రస్తుతం కొత్త సంవత్సరం కానుక అంటూ సిలిండర్లు డోర్ డెలివరీ ఇస్తామని ప్రకటించారు. కానీ ఇందులో వరుస క్రమాన్ని అనుసరించి పంపిణీ చేయడం లేదు. కొన్ని ప్రాంతాలలో వీధి దుకాణాలు ఏర్పాటు చేస్తూ ప్రజల తోపులాటల మధ్య గ్యాస్ పంపిణీ చేస్తున్నారు. దీంతో ఎవరికి దొరికితే వారిదే సిలిండర్ అనే నియమం చోటు చేసుకొంది. ఇంతకు ముందు బుక్ చేసిన పది రోజులలో సిలిండర్ వినియోగదారునికి చేరేది. ప్రస్తుతం గ్యాస్ సిలిం

మరో ఏజన్సీ అవశ్యం

డర్ పొందాలంటే బుక్ చేసిన 30 రోజులకు గానీ పొందలేని స్థితి నెలకొంది. డోర్ డెలివరీ పద్ధతి సరైన విధానమైనా గ్యాస్ ఏజన్సీ సిబ్బంది సమర్థవంతంగా వ్యవహరించక పోవడంతో పరిస్థితి మరింత విషమిస్తోంది. ప్రభుత్వ దృష్టిని మళ్లించడానికి గ్యాస్ ఏజన్సీ యాజమాన్యం ప్రెస్‌మీట్‌లు నిర్వహిస్తూ అంతా సవ్యంగా జరుగుతోందని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. గూడూరు ఆర్డీఓ కత్తి సుబ్రహ్మణ్యంరెడ్డి గ్యాస్ పంపిణీ విషయం తనకు సంబంధం లేదని పలు మార్లు చెప్పడం ఆయన బాధ్యతా రాహిత్యాన్ని తెలియజెబుతోంది. ఎమ్మార్వో ఎప్పుడూ నీళ్లు నములుతూ ఈ సమ

తొరువ 8వ పేజీలో

ఇసుక అక్రమ రవాణా

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా ఉదయగిరి నియోజక వర్గంలో జరుగుతుంది. జీవనది లాంటి పిల్లాపేరు వాగు పరీవాహక ప్రాంతాలైన సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లో అత్యంత నాణ్యమైన ఇసుక వుంది. అయితే కొందరు రేవుల వద్ద నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించి వేలాది రూపాయలు సంపాదించుకొంటున్నారు. వరికుంటపాడు మం

తొరువ 8వ పేజీలో






శ్రీ ఎన్.జనార్దనరెడ్డి
ఎమ్మీ, విశాఖపట్నం

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి
రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ మంత్రి

శ్రీ ఎల్లసిరి గోపాలరెడ్డి
డిసిసి అధ్యక్షులు, నెల్లూరు

శ్రీ మేడా సునీల్‌కుమార్‌రెడ్డి
వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి

ప్రమాణ స్వీకారోత్సవ ఆహ్వానం

ఈ రోజు (6.1.2006) జరుగుతున్న వెంకటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ప్రతి ఒక్కరికి
నా హృదయ పూర్వక స్వాగతం! సుస్వాగతం!!



వెందోడు మధుసూధన్‌రెడ్డి
ఛేర్మన్
వెంకటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ






శ్రీ ఎన్.జనార్దనరెడ్డి
ఎమ్మీ, విశాఖపట్నం

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి
రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ మంత్రి

శ్రీ ఎన్.పద్మనాభరెడ్డి
ఎమ్మెసి సభ్యులు

శ్రీ పట్రాప్రకాశరావు
శాసనసభ్యులు, గూడూరు

కృతజ్ఞతాభివందనములు

వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా నా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు. ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, ప్రజలకు
నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు



కొడవలూరు దామోదరరెడ్డి
(భక్తవత్సలరెడ్డి)
ఛేర్మన్: వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ

నెల్లూరు వుబ్బులు

విశేషాంశాలు

చదువుల మంత్రి సుడిగాలి పర్యటన

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు "ఇందిరమ్మ" అనే వినూత్న పథకం రూపొందించిందని చదువుల మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ చెప్పారు. 4తేది మంత్రి దక్షిలి మండలంలో సుడిగాలి పర్యటన జరిపి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. దక్షిలిలో 50 లక్షల వ్యయంతో నిర్మించిన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. కందులవారి పల్లెలో ఎస్సీల కోసం నిర్మించిన 32 గృహాలను, మార్లగుంట గ్రామంలో మూడు లక్షల వ్యయంతో నిర్మించనున్న రక్షిత మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేశారు. అయితారుపాడు గ్రామంలో డిపిఇపి పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. 25లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్న స్వజల ధార పథకానికి శంకుస్థాపన చేశారు. మంత్రి వెంట ఆర్డీఓ కత్తి సుబ్రహ్మణ్యంరెడ్డి, డిపిఇపి అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో ఫ్లెమింగో ఫెస్టివల్

నేలపట్టు, పులికాట్ సరస్సులలో ప్రతి ఏడాది నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ ఫిబ్రవరి 3, 4, 5తేదీల్లో జరపాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది.

భర్తను కొట్టి భార్యపై అత్యాచారం

నెల్లూరు నగరంలో రాత్రివేళ పోలీసు పహారా ఒకవైపు కొనసాగుతుండగా మరోవైపు జరగాల్సిన ఘోరాలు జరిగిపోతున్నాయి. గతవారం శ్రీకాకుళంకు చెందిన భార్యా, భర్తలిద్దరూ పొద్దుపోయి రైలు దిగి వస్తుండగా ఆత్మకూరు బస్టాండ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద కొందరు వ్యక్తులు అటకాయించి భార్యపై అత్యాచారం చేశారు. ఈ విషయాన్ని కుప్పయ్య, లక్ష్మి దంపతులు ఆలస్యంగా 4తేది నెల్లూరు రెండవ నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎఎస్పీ అభినందన సభ

నెల్లూరు ఎఎస్పీ డివిఎస్ఎన్ మూర్తికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ మహోన్నత సేవా పతకం లభించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని అచ్యుత సుబ్రహ్మణ్యం కళ్యాణ మండపంలో 1తేది అభినందన సభ జరిగింది. నెల్లూరు జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసిన ఈ సభలో ఎస్పీ శివధర్‌రెడ్డి, కొండా బలరామిరెడ్డి, డాక్టర్ శ్రీధర్, రూరల్ డిఎస్పీ వీరారెడ్డి, నగర సిఐ రాంబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఎఎస్పీ మూర్తి దంపతులను ఎస్పీ సన్మానించారు.

గుండె వేగానికి అరుదైన చికిత్స

కృతిమించిన గుండె వేగానికి బొల్లినేని సుపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన చికిత్స చేసి సరిదిద్దారు. 38 ఏళ్ల మధుసూధనరావుకు గుండెపోటు రావడంతో గుండె కండరం బలహీనపడి గుండె వేగం అదుపుతప్పి ప్రమాద స్థాయికి చేరి మూడు సార్లు అపస్మారక స్థితికి వెళ్లారు. ఇటువంటి విపత్కర పరిస్థితిలో 15 సార్లు గుండెకు డిసి షాక్ ఇచ్చి వెంటిలేటర్ ద్వారా ప్రాణాలు కాపాడారు. దీంతో గుండె పనిచేసే స్థాయి 25 శాతానికి చేరింది. ప్రమాద స్థితికి చేరిన ఆయన గుండె వేగాన్ని అదుపు చేయను ఐసిడి అనే పరికరాన్ని గుండె వద్ద అమర్చారు. ఈ పరికరం మూడు రకాలుగా పని చేస్తుంది. గుండె వేగం తగ్గినప్పుడు పేస్‌మేకర్‌లా, కృతిమించినప్పుడు వేగాన్ని అదుపు చేస్తుంది. ప్రాణాపాయ స్థితిలో కరెంట్ షాక్ ఇచ్చి గుండె కొట్టుకొనేలా చేస్తుంది. 5 లక్షల వ్యయమయ్యే ఈ చికిత్స హైదరాబాద్‌లో మాత్రమే అందుబాటులో వుంది. దీన్ని బొల్లినేని ఆస్పత్రిలో కార్డియాలజిస్ట్ డాక్టర్ సిఎస్ శ్రీనివాసరాజు బృందం విజయవంతంగా పూర్తిచేసి అరుదైన రికార్డు తమ స్వంతం చేసుకొంది.

బొల్లినేని కృష్ణయ్యకు మాతృ వియోగం

ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే, సంపదతో పాటు సంస్కారం పెంచుకునే అరుదైన వ్యక్తిత్వం కల్గినవాడు, మాట మంచితనం విలువ తెలిసిన వ్యక్తి, సహృదయుడు, స్నేహశీలి బొల్లినేని కృష్ణయ్య గారి తల్లి శ్రీమతి బొల్లినేని వెంకమ్మ గారు, 26తేది మరణించారు. ఆమె వయస్సు 83 సంవత్సరాలు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. వారి కుటుంబానికి మా సానుభూతి.

డాక్టర్ మధు మరణం

మద్రాసు డాక్టర్, చిట్టమూరు మధుసూధనరెడ్డి 31తేది అకాల మృత్యువాత పడ్డారు. ఆయన వయస్సు 55 సంవత్సరాలు. డాక్టర్ మధు డాక్టర్‌గా కంటే, రాజకీయవాదులకు స్నేహితుడిగా అందరికీ సుపరిచితుడు. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి ప్రాణ స్నేహితుడాయన. రాజశేఖరరెడ్డి ఎప్పుడు మద్రాసుకు వెళ్లినా మధు ఇంటికి పలకరింపుగా వెళ్లకుండా తిరిగి వచ్చేవారు కాదు. మొన్న అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూడా, ఫలితాలు వచ్చే లోపల విశ్రాంతి కోసం మధుతో కలిసి కొలంబో నగరం వెళ్లారు. అంతటి సాన్నిహిత్యం వారిది. జిల్లా రాజకీయాలలో కూడా డాక్టర్ మధు అందరికీ సలహాదారుగా వ్యవహరించేవారు. వ్యక్తిగా స్నేహపాత్రుడు, కల్మషం లేని మనసుతో పలకరించే సహృదయం వుండడంతో అందరూ ఆయన్ను అభిమానించేవారు. మద్రాసు అపోలో ఆస్పత్రికి వెళ్లే నెల్లూరీయులందరికీ మధు పెద్ద దిక్కు. ఏ డాక్టర్‌ను కలవాలి అన్న సలహా నుంచి, బిల్లు ఎంత తగ్గించాలని సిఫార్సు వరకు అన్నిటినీ తన స్వంత పనులుగా భావించి సహాయపడేవారు. ఎవరి నుంచీ తిరిగి ఎటువంటి ప్రత్యుపకారం ఆశించక పోవడం ఆయన విశిష్ట లక్షణం.

మన జిల్లా పరిషత్ వైస్ ఛేర్మన్ చిట్టమూరు పద్మనాభరెడ్డి కుమారుడాయన. డాక్టర్ మధుకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారు. ఆయన భార్య శ్రీమతి భారతి కూడా డాక్టరే. మధు వంటి మంచి మనిషిని, మిత్రుడిని కోల్పోవడం ఆయన్ను తెలిసిన వారందరికీ తీవ్రమైన మనస్తాపం కల్గిస్తున్నది. ఈ విషాదం ఆయన కుటుంబ సభ్యులను ఇక ఎంతగా కలత పెడుతున్నదో అర్థం చేసుకోవచ్చు. వారికి మా ప్రగాఢ సానుభూతి.

మరుపలేము నాన్న...



షేక్ మహబూబ్ సాహెబ్
(మహబూబ్ క్లాత్ మర్చంట్స్)
అల్లూరు.

ద్వితీయ వర్ధంతి (బర్సీ)
13-1-2006 సందర్భంగా
శ్రద్ధాంజలి ఘటిస్తూ..

... అల్లూరు రహీం
(కుమారుడు)
సబ్ ఎడిటర్,
జమీన్‌రైతు, నెల్లూరు.

జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354

ఉత్తరక్రియలు

అందరికీ ఆత్మీయుడు, ఆప్తుడు,
స్నేహబాంధవుడు, ప్రముఖ వైద్య నిపుణుడు

డా॥ సి.మదుసూధన రెడ్డి

31.12.2005, శనివారం పరమపదించినారు.

పెద్దకర్మ

తేది: **12.01.06** గురువారం,
నెల్లూరుజిల్లా మనుబోలు గ్రామంలోని
వారి స్వగృహమునందు జరుగును.
బంధుమిత్రులకు తెలియజేయడమైనది.



అశ్రునయనాలతో.....

తండ్రి: చిట్టమూరు పద్మనాభరెడ్డి
వైస్ ఛైర్మన్, జిల్లా పరిషత్, నెల్లూరు.
తల్లి: చిట్టమూరు అనసూయమ్మ
భార్య: డా॥చిట్టమూరు భారతి
కుమార్తె: చిట్టమూరు ప్రణీత
కుమారుడు: చిట్టమూరు లోహిత్
మరియు కుటుంబసభ్యులు

డా॥ సి.మదుసూధనరెడ్డి

జననం: 04.11.1950 మరణం 31.12.2005

రాఘవులు

మొదటి పేజీ కొరవ

దము. అంత పెద్ద నాయకత్వ స్థాయిలో వుండి కూడా సాధారణ కార్యకర్త వలె పోలీసుతో తోపులాటకు దిగాడు; వారి చేతిలో లాఠీ దెబ్బలూ తిన్నాడు. పోలీసు కాల్పుల సమయంలో కూడా అక్కడే వున్నాడు. చేపట్టిన వుద్యమాల పట్ల అంతటి చిత్తశుద్ధి, నిబద్ధత వున్నాయి ఆయనలో.

ఈ రోజు వైఎస్ రాజశేఖరరెడ్డి మీద విరుచుక పడడానికి కూడా ఇదే కారణం కావచ్చు. పోలవరం ప్రాజెక్ట్ క్రింద నిర్వాసితులౌతున్న గిరిజనుల భవిష్యత్తు పట్ల రాఘవులు చాలా ఆందోళన చెందారు. అక్కడ వాస్తవ పరిస్థితుల అధ్యయనం చేయడానికి మునక గ్రామాలన్నీ కాలినడక తిరిగారు. అక్కడ గిరిజనుల బాధలను ప్రత్యక్షంగా చూసిన ఆయన ఆవేదనతో రగిలిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన స్థానంలో ప్రాజెక్ట్ కడితే వేలాది గిరిజన జీవితాలు ఛిద్రమై పోతాయని; అందువల్ల మునక ప్రభావం పెద్దగా లేని రీతిలో ప్రత్యామ్నాయ స్థలంలో, ప్రత్యామ్నాయ డిజైన్‌తో ప్రాజెక్ట్ నిర్మించాలని ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. ఆ సలహాలోని సారాన్ని గ్రహించకుండా ప్రభుత్వ పెద్దలు ఆయన్ను గేలి చేశారు. ముఖ్యమంత్రి కూడా వెటకారంగా మాట్లాడారు. పైపెచ్చు రాఘవులు ప్రేరణతో వుద్యమం నడిపిన గిరిజనులపై పోలీసు కేసులు పెట్టి, జైళ్లలో కుక్కారు. లాఠీలతో చావబాదారు. తాను ఎంత సంయమనంతో నచ్చచెప్పు చూసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం, పెడసరంగా సమాధానాలివ్వడం ఆయనకు కోపం తెప్పించింది.

రాఘవులు గారికి ఒక అలవాటు వుంది. ఏ సమస్య చేపట్టదలచినా దాని ఆనుపానుల మీద సమగ్ర అధ్యయనం చేయడం ఆయన అలవాటు. రోజులో పది పన్నెండు గంటల సమయం చదవడానికే సరిపోతుంది ఆయనకు. ప్రాజెక్ట్‌ల పట్ల ప్రభుత్వ వైఖరి అర్థం చేసుకోవడానికి మొత్తం జలయజ్ఞం కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పట్టి చూశారాయన. ఆ విచారణలో ప్రతిచోటా కాంట్రాక్టర్ల ప్రమేయం, ప్రాజెక్ట్ శ్రేయస్సు కంటే కాంట్రాక్టర్ల లాభానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అవలక్షణాలు కుప్పతెప్పలుగా కన్పించాయి. ఒకరకంగా ఇందులోని అవినీతి తీవ్రత ఆయన్ను భయపెట్టింది. దానితో ప్రత్యక్ష ఆరోపణలకు దిగాడు.

ఇతరులందరూ ఎన్ని గావు కేకలు పెట్టినా చలించని ప్రభుత్వం రాఘవులు చేసిన ఒక్క విమర్శతో విలవిలలాడిపోయింది. ఆయనలోని నైతిక సామర్థ్యం అందుకు కారణం. పైగా సిపిఎం నేతతో పేచీ ఎంత దూరం పోతుందో రాజశేఖర రెడ్డికి బాగా తెలుసు. రాఘవులు ఏమి చెప్పినా, దాన్ని నేరుగా సోనియా గాంధీకి చేరవేస్తుంది సిపిఎం అగ్రనాయకత్వం. వారు చెప్పే సమాచారాన్ని నమ్మడమే కాదు, తగిన చర్య తీసుకోవడం కూడా సోనియాగాంధీకి తప్పనిసరి. అందువల్ల రాఘవులు మాటలు రాజకీయంగా చాలా చిక్కులు తెచ్చి పెడుతాయి. మిత్రపక్షం ప్రతిపక్షంగా ఎందుకు మారి పోయిందీ కేంద్ర నాయకత్వానికి వివరణ ఇచ్చుకోక తప్పని స్థితి కల్గుతుంది. అందువల్లనే రాఘవులు మాటలకు అంత విలువ, ప్రాధాన్యత.

నెల్లూరు ప్రజల పుత్రిక – నిజాల నిప్పు కణిక

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, ఎదురుతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354

మీ ఆశలకు ఊపిరి జమీన్‌రైతు



గొడుగు పట్టింది

చందా ఒకటే - లాభాలు రెండు

- ఏడాది పాటు పత్రికా పఠనం
- "2 ఫోల్డ్" గొడుగు ఉచితం




కేవలం రూ.150లు

జమీన్‌రైతు సంవత్సర చందాగా చెల్లించిన వారికి
ఈ నూతన సంవత్సర కానుక సమర్పిస్తున్నాము!
(1-12-2005 నుండి 31-3-2006వరకు మాత్రమే)

చందా చెల్లించిన వెంటనే రశీదుతోపాటు కానుక అడిగి తీసుకోండి.
ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డిడి (చెక్కులు స్వీకరించబడవు)
ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి
కానుక స్వీకరించాలి. కానుకను పోస్ట్‌లో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు చెప్పే నిజాలు - అక్రమార్కుల గుండెల్లో శరాఘాతాలు

ప్రథమ వర్ధంతి



మా అభివృద్ధికి నిరంతరం కృషి చేసి, మాకు ఉన్నత స్థాయిని కల్పించి
మార్గదర్శకులుగా నిలిచిన మహోన్నత వ్యక్తి

కీ॥శే॥ దేవిరెడ్డి రామిరెడ్డి గారు

మా నుండి దూరమై తేది 9.1.2006 నాటికి ఏడాది గడుస్తుంది.
మరుపురాని వారి మధుర జ్ఞాపకాలు స్మరించుకొంటూ...
వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

భార్య: దేవిరెడ్డి లలితమ్మ

కుమారులు	-	కోడళ్లు
దేవిరెడ్డి నిరంజన్‌రెడ్డి	-	సునీల
దేవిరెడ్డి పంకజ్‌రెడ్డి	-	సరిత
కుమార్తె	-	అల్లుడు
కోటు భవాని	-	శరత్‌రెడ్డి

సోమశిల ప్రాజెక్ట్ నిర్మాణ సారథి
శ్రీ దేవిరెడ్డి రామిరెడ్డి గారు
రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, నెల్లూరు

మనుమలు	మనుమరాండ్రు	అత్త - మామ
రిత్విక్, నైరుత్	నయనిక, హర్షిత, శర్మిత	వంగల్లు కృష్ణవేణమ్మ - వెంకురెడ్డి

'మృత్యు వేధ' దోషం!

రాజా ప్రదీప్‌రెడ్డి వెంగుళూరు

* ఇంట్లో వయస మరణాలు జరిగాయి. ప్లాను. ఇంటి ఫొటో పంపిస్తున్నా నివారణ చెప్పండి?

నైరుతి సెప్టిక్ ట్యాంకు – వాయువ్య, నైరుతి ద్వారాలు, ఆగ్నేయం (తూర్పు) వీధిపోటు అన్నీ మీ యింటి దోషాలే! మార్పులు తప్పని సరిగా చేసుకోవాలి. 'శక్తి' యంత్రం తాత్కాలికంగా పనిచేస్తుంది.

రేణుకా సుమన్ నెల్లూరు

* దక్షిణం వీధి. ఇంటి ముందు స్థలం లేకపోతే పార్కింగ్, మెట్లు ఎలా వస్తాయి?

దక్షిణం అవసర స్థలాన్ని వదిలాక, పెద్దు స్థలాన్ని ఉత్తరం వదులుకోవాలి కదా? అలాగే పశ్చిమం, తూర్పుల్లో కూడా స్థల సూత్రం వర్తిస్తుంది.

ఎన్.జయరామిరెడ్డి హైదరాబాద్

* వైద్యశాల నిర్మించి నాలుగేళ్లయింది. అసలు జరగడం లేదు. ప్లాను పంపిస్తున్నాను.

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 5532337

4వ వీధి, గాయత్రినగర్

ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

కె.వి.ఎస్ జ్యోతిశ్రీ రాజమండ్రి

* మా జాతకం పంపిస్తున్నాను. ఏ చిక్కులో ఇల్లు కలిసి వస్తుందో చెప్పండి?

మీ భార్యా భర్త జాతకాల ప్రకారం మీకు ఉత్తరం, దక్షిణ గృహాలు ఉపయుక్తం. అయితే మీ శ్రీమతి పేర దక్షిణ గృహ నిర్మాణం చేసేటపుడు 'శక్తి' యంత్ర స్థాపన తప్పనిసరి.



నూతన సంవత్సరం సందర్భంగా కోవూరు చర్చిలో వస్త్రదానం చేస్తున్న యూత్ కాంగ్రెస్ జిల్లా సమీయ కార్యదర్శి సూలకెట్టి శ్రీనివాసులు.

ఏ సంస్థ నిర్మాణానికైనా 'వాస్తు' చాలా ముఖ్యం. అవాస్తు దోషాలు అన్ని విధాలా దెబ్బతీస్తాయి. నైరుతిలో డ్రెస్సింగ్ రూం నిర్మించి, ఈశాన్యం గదిని తీసివేయండి.

జి.శ్రీనివాసరావు సికింద్రాబాద్

* ఇల్లు తూర్పు వైపు కట్టాలనుకుంటున్నాను. రోడ్డు దక్షిణం వైపు వుంది?

'విదిశాదోషం' రాకుండా మొత్తం 'తూర్పు' వాస్తు సూత్రాల్ని మీరు అనుసరించాలి. తప్పదు!

ఎస్.శ్రీనివాసులు ఆత్మకూరు

* వ్యవసాయ క్షేత్రంలో దక్షిణం వైపు ఎకరాను కలుపుకోవచ్చా?

ఏ స్థలానికైనా దక్షిణం కలుపుకోకూడదు. అయితే స్థలాన్ని ప్రహరీతో విభజించి, దక్షిణ స్థలాన్ని వేరుగా వాడుకోవచ్చు.

ఇసుక అక్రమరవాణా

5వ పేజీ కొరవ

దలంలోని తూర్పుబోయమడుగుల, జడదేవి, కనియంపాడు, దుత్తలూరు మండలంలోని తిమ్మపురం, ఉదయగిరి మండలంలోని కుర్రవల్లి తదితర ప్రాంతాల్లో నిత్యం వందకు పైగా ట్రాక్టర్లు ఈ ఇసుకను రవాణా చేస్తున్నాయి. కొందరు ప్రకాశం జిల్లా పామూరులో ఇసుక నిల్వలు వుంచి అత్యధిక రేట్లకు అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. ప్రభుత్వానికి ఎలాంటి రుసుం చెల్లించకుండా చట్ట విరుద్ధంగా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారు. ఇసుక అమ్మకం ద్వారా లక్షలు గడిస్తున్న వ్యక్తులు ప్రభుత్వానికి అందాల్సిన ఆదాయానికి గండికొట్టడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు విఘాతం కల్గిస్తున్నారు.

నాయుడుపేట ప్రజలపై చదలవాడ ప్రేమ

నాయుడుపేట మాజీ సర్పంచ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తికి ఒక్కసారిగా ప్రజలపై ప్రేమ పుట్టుకొచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా జనవరి 1తేది కృష్ణమూర్తి నాయుడుపేటలో పెద్ద పెద్ద వినైల్ పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వందలాది మందికి గ్రీటింగ్ కార్డులు పంపారు. ఆటోల్లో మైకులు పెట్టి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడంతో కృష్ణమూర్తి పేరు మళ్లీ వార్తలలోకి వచ్చింది. కృష్ణమూర్తి 1981లో నాయుడుపేట సర్పంచ్‌గా గెలిచి ఐదేళ్లు పనిచేశారు. ఆ తర్వాత 15 ఏళ్ల ఆయన చెప్పిన వారే నాయుడుపేట సర్పంచ్‌గా గెలిచారు. ఆయన తెలుగుదేశం పార్టీలో చేరిన తర్వాత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన కృష్ణమూర్తి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. త్వరలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని నాయుడుపేటలో తిరిగి చక్రం తిప్పాలని

నవరి 1 హంగామాను వినియోగించి తున్నారు. నాయుడుపేట కాంగ్రెస్‌లో తప్పటికే ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే పసల పెంచలయ్య వర్గాలున్నాయి. చదలవాడ కృష్ణమూర్తి ప్రవేశంతో మూడో వర్గం కుంపటి వెలిగించినట్లవుతుంది.

కంకర కిరికిరి

5వ పేజీ కొరవ

కంకర, లోన మ్యాన్ బ్రోకర్ కంకర గుట్టలు ట్రాక్ ప్రక్కన దర్శనమిస్తున్నాయి. ఈ వ్యవహారంలో అధికారులకు కాంట్రాక్టర్లు భారీ మొత్తాలు ముట్టజెప్పడంతో ఊరకున్నట్లు తెలిసింది. పనికిమాలిన కంకర మూలంగా రైళ్ల నడకకే భవిష్యత్తులో ఇబ్బందిగా పరిణమించవచ్చు.

కిరోసిన్ కటకట

5వ పేజీ కొరవ

సిన్ పంపిణీ చేయాల్సి వుండగా కేవలం మూడు లీటర్లు పోస్తున్నారు. అసలే గ్యాస్ కొరత మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ కిరోసిన్ కోత ఏమిటో అర్థం కావడం లేదు. ఈ విషయమై వివరణ ఇవ్వను పౌర సరఫరాల అధికారులు, రెవెన్యూ అధికారులు నిరాకరిస్తున్నారు.

గ్యాస్ కష్టాలు

5వ పేజీ కొరవ

స్యను తాను పరిష్కరించలేనని జాయింట్ కలెక్టర్‌కు మాత్రమే ఇది సాధ్యమంటున్నారు. గ్యాస్ పంపిణీ నెలల తరబడి జరగక పోవడంతో గూడూరు దాని సమీప గ్రామీణ ప్రాంతాల వారు ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ కోతతో పాటు పాయ్యలు, బొగ్గులకు డిమాండ్ ఏర్పడుతోంది. మరో ఏజన్సీ ఏర్పాటు చేయమని వివిధ సంస్థలు, ప్రజలు నెత్తీ నోరు బాదుకొంటున్నా అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. గ్యాస్ ఏజన్సీ ఫోన్ నెంబర్లకు డయల్ చేస్తే రిసీవర్లు తీసి ప్రక్కన పెట్టడం వారి నిర్లక్ష్య వైఖరిని తెలియజెబుతుంది. ఇటీవల జెసి స్థానిక అధికారులపై కన్నెర చేయడంతో ఎమ్మార్వో ఆకస్మిక తనిఖీలు చేయడంతో రెస్టారెంట్లు, హోటళ్లలో అక్రమంగా దాచిన సిలిండర్లు బయట పడ్డాయి. వారిపై ఇంతవరకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టలేదు. జాయింట్ కలెక్టర్ నెల్లూరు పయనమవ్వగానే పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. గూడూరు ప్రజల గ్యాస్ తిప్పలు తప్పాలంటే మరో ఏజన్సీ ఏర్పాటు అవసరం ఎంతైనా వుంది.

తీగల దొంగలెవరు

5వ పేజీ కొరవ

ఫలితంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో తూర్పుబోయమడుగులకు చెందిన సిజెఎఫ్ఎస్ భూములకు చెందిన పదిహేను స్తంభాల తీగ చోరీకి గురైంది. అదేవిధంగా జడదేవి బిళ్లల తిప్ప వద్ద నాలుగు స్తంభాల తీగలు, తూర్పు రొంపిదొడ్ల, వేంపాడు, అశోక్ నగర్ గ్రామాల పరిసర ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయల విలువైన వైరు చోరీకి గురైంది. ఈ చోరీల వెనుక అదే శాఖకు చెందిన కొందరి హస్తమున్నట్లు సర్వత్రా ఆరోపణలున్నాయి. అలాగే ఉదయగిరి మండలం ఆర్లపడియ, అప్పసముద్రం, పుల్లాయపల్లె, నేలటూరు తదితర ప్రాంతాల్లో వంద స్తంభాల వైరు దొంగిలించారు. పోలీసులు తూతూ మంత్రంగా



నెల్లూరులోని చిన్నారిహార్ట్ ఫౌండేషన్ చేరన్ కె విరాళంకు 10వేల రూపాయల విరాళాన్ని అందిస్తున్న బిరదపోలు పెంటయ్యమ్మ, ప్రక్కన బిరదపోలు శ్రీనివాసులురెడ్డి ఫౌండేషన్ సభ్యుడు ఎమ్మెస్సార్‌రెడ్డి వున్నారు.

దర్యాప్తు చేసి చేతులు దులుపుకొంటుంటే, విద్యుత్ శాఖాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. లక్షలాది రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులు మాయమవుతుంటే పట్టించుకొనే వాడుడే కరువయ్యారు.

రాజశేఖరుని 'పాదయాత్ర'

ప్రస్తుత ముఖ్యమంత్రి అధికారానికి రాకముందు జరిపిన అఖిలాంధ్ర పాదయాత్రను హృద్యంగా, అనవద్యంగా, పాఠకుల్ని ఆకట్టుకొనే విధంగా రాసిన కథాకథనం 'ప్రజా ప్రస్థానం'.

పుస్తక రచయిత భూమన కరుణాకరరెడ్డి, వైఎస్ రాజశేఖరుని పాదయాత్రలో స్వయంగా తానూ అనుసరించి, యాత్ర ముగిసేంత వరకూ అనేకానేక సాధక బాధకాలకు తలొగ్గి ముఖ్యమైన విషయాలతో బాటు సూక్ష్మమైన అంశాల్ని కూడా గుర్తుంచుకొని గ్రంథస్తం చేశారు.

'ప్రజా ప్రస్థానం' చదువుతూ పోతూవుంటే ఓ నవలో, కథో చదువుతున్నట్లని పిస్తుంది. రచయిత సమయోచిత ప్రజ్ఞ, శైలి, కథాకథన విన్యాసం పాఠకుల్ని బహుదా ఆకట్టుకుంటుంది.

ప్రారంభంలోనే, ఓ అనుభవజ్ఞుడైన రచయిత చెప్పినట్లుండే కథా కథనాన్ని చూడండి.

"ఏది ఆంధ్రానో, ఏది ఒరిస్సానో
హద్దులు తెలియని
ఆకాశం, రాత్రి డ్యూటీకి ఒళ్లు
విరుచుకుంటు
న్నట్టు తావుడే వెలిగిన వీధి దీపాలు,
గాలి
కూడా ప్రేక్షకురాలై ఓ మూల
నిలబడి-"

ఇలా పారుతున్న సెలయేటిలా కథనం వుంటే ఎవరికి మాత్రం చదవడానికి ఇష్టపుట్టదంటారు? అందుకే ఇది "Poetic Flow"అంటాను నేను.

వైఎస్‌లోని హృదయ నైర్మల్యం, పట్టుదల, ప్రజల పట్ల అభిమానం, భూమనకు నచ్చాయని అంటారు ప్రముఖ రచయిత మేర్లపాక మురళి తన ముందు మాటలో.

ఒక విధంగా భూమన, వైఎస్ వీరాభిమాని. ఈ అభిమానంతోనే ఆయన అకుంఠిత దీక్షతో వైఎస్‌తో బాటు ఆ పాదయాత్రలో పాల్గొన్నారు.

మండే ఎండాకాలం, మజిలీలు చేసుకొంటూ పాదయాత్ర, ప్రజా సమస్యల్ని వింటూ తనదైన బాణిని, వాణిని వినిపిస్తూ వైఎస్‌తో పాదయాత్ర.

ఈ అనుభవాల్ని రచయిత మాట్లాడినే వింటాం.

"శరీరమంతా ఆవిరై పోతుందేమోనని
భయపెట్టిన
ఎండలు, రాళ్లు రప్పలతో పాదాలను
చీల్చిన
గతుకు రోడ్ల ప్రయాణాలు, ఆరు
బయట చీకట్ల
కడుపులో సేద తీర్చుకున్న రాత్రులు"

ఇలా శ్రీకాకుళం వరకూ జరిగిన పాదయాత్రలో రచయిత, వైఎస్ పట్టుదలను, ప్రజా సమస్యలకు స్పందించిన తీరునూ, అనారోగ్య పరిస్థితులలోనూ విడువని పట్టుదలనూ వివరించారు.

మధ్య మధ్య ఆ సంఘటనలను వివరించే ఫొటోలు యదార్థ ఘటనలను కళ్లకు కట్టినట్లు అగుపడేలా చేశాయి.

రచయిత పాదయాత్ర విశ్లేషణలో ఏ రోజుకారోజు విశేషాలు, పాల్గొన్న వ్యక్తుల వివరాలు, ఎదురైన సమస్యలు, వాటికి వైఎస్ చూపిన పరిష్కారాలు చక్కగా వివరించారు.

పుస్తకంలో ఏ రోజుకారోజు వివరాలకు ఇచ్చిన సబ్ హెడ్డింగులు మొత్తం భావాన్ని వివరించేలా, భావస్ఫోరకంగా రచయిత తీర్చిదిద్దారు.

మొత్తానికి రచయిత తాను చెప్పదలుచుకున్నది సూటిగా, వేడిగా, నీటుగా చెప్పారు. ఓ కాశీ మజిలీ కథలా! ఆ కథలకు ధీటుగా!!

ఓ రాజకీయ నాయకుడి పాదయాత్ర అనబడే సాదాసీదా 'సబ్జెక్టును' ఎలా రసవత్తరంగా మలచవచ్చో ఈ పుస్తకం ద్వారా చెప్పారు భూమన కరుణాకరరెడ్డి.

ఎదుగూరివారి సందు రాజశేఖర రెడ్డి అభిమానులూ, ఆయన దృక్పథాన్ని, ఆలోచనా సరళిని అభిమానించే రాజకీయ నాయకులూ, భూమన చెప్పిన కథనాన్ని చదవాలనే వారూ, తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకం ఇది.

పుస్తక సమీక్ష

'ప్రజా ప్రస్థానం'
నా అనుభవాలు

రచయిత
భూమన కరుణాకరరెడ్డి

సమీక్షకుడు
పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

ప్రతులకు: రచయిత, పద్మావతినగర్, తిరుచానూరురోడ్, తిరుపతి -3.

పేజీలు: 128 వెల: 60/-

సినిమా

శృంగారాన్ని దీవించండి

సినిమాల్లో తను చేస్తున్న ఎక్స్‌పోజింగ్‌పై వస్తున్న విమర్శలను బాలీవుడ్ సెక్స్‌బాంబ్ మల్లికా షెరావత్ ఏ మాత్రం లెక్క చేయడం లేదు. పైపెచ్చు ఎక్స్‌పోజర్‌ని విమర్శించే వాళ్లు ఈ ప్రపంచంలో వుండాల్సిన వాళ్లు కాదంటుంది. నా దృష్టిలో కురచ దుస్తులు వేసుకోవడంలో ఎలాంటి తప్పు లేదు. చిన్న టాప్స్‌తో సొసైటీలో తిరిగే అమ్మాయిల్ని నేను ప్రశంసిస్తా. ఇలా మారుతున్న

మల్లికా వినతి

ధోరణిని మనం ప్రోత్సహించాలి. అందమైన శరీరమనేది దేవుడిచ్చిన వరం. నేను అందంగా వుంటే, దాన్ని ప్రదర్శించుకొనే హక్కు పూర్తిగా నాకుంటుంది. గ్లామరస్‌గా, సెక్సీగా నన్ను నేను మలచుకోవడంలో ఎలాంటి తప్పు లేదనేది తన అభిప్రాయమంది మల్లిక.

తిరగబడ్డ రియాసేన్

షాదీ నంబర్ వన్, సిలసిలా, స్టయిల్ సినిమాలలో నటించి పేరు తెచ్చుకొన్న రియాసేన్ ఇపుడు సుభాష్ ఝా తీస్తున్న 'మనీ మనీ మనీలో' నటిస్తోంది. రియా ఎపుడూ ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో వుంటుందని అందరూ అంటారు. అది నిజమేనని రియా కూడా నిరూపించింది. తన పెళ్లి సందర్భంగా జాయేద్‌ఖాన్ ఇచ్చిన పార్టీలో ఒక అబ్బాయి దూకుడుగా రియా దగ్గరకు వచ్చి కావాలని ఆమె మీద డ్రింక్ ఒలకబోశాడట. దీంతో రియా అతగాడి చెంప చెళ్లుమనిపించి, ఫ్రెండ్ చేతిలో వున్న గ్లాసు అందుకొని అందులోని డ్రింక్ అతని మొహాన పోసింది. దీంతో అందరూ రియా, రియానే అన్నారు.



పెళ్లాం పిచ్చోడు'లో సృజన, రాజేంద్రప్రసాద్

సెన్సార్ సై అంటే నేను సై

సెక్స్ ఇమేజ్ దక్కడం సులభం కాదంటుంది హీరోయిన్ మేఘనా నాయుడు. బాలీవుడ్‌లో సెక్స్ సింబల్‌గా గుర్తింపు పొందిన ఆమె అందరినీ ఆశ్చర్య పరుస్తూ 'రెయిన్' చిత్రంలో అంధురాలి పాత్రను పోషించింది. దీని గూర్చి వివరిస్తూ అది అద్భుతమైన సవాలు విసిరే పాత్ర. అంధురాలిగా నటించడానికి చాలా హోమ్ వర్క్ చేశాను. సెట్స్ మీద చాలా కష్టపడ్డా. ఇటువంటి పాత్రలు మరిన్ని చేసి నేనేమిటో నిరూపిస్తా. సెక్సీ గర్ల్‌గా వచ్చిన ఇమేజ్ కాపాడుకోను అవసరమైతే నగ్నంగా నటించడానికి కూడా నేను వెనకాడను. అయితే దీనికి మన సెన్సార్ వాళ్లు ఒప్పుకోవాలంది. తాను హోటల్ అధినేత రాజ్‌శెట్టితో కలిసి తిరుగుతున్న విషయం నిజమేనంది. నా కెరీర్ ఈ మధ్యే మొదలయ్యింది. కాబట్టి కొద్దికాలం పోయాక పెళ్లి సంగతి ఆలోచిస్తానంటుంది.

మేఘనా 'నగ్న' లలన

దెబ్బతిన్న అమీషా

ఏదైనా అనుభవిస్తేనే తెలుస్తుందని అమీషా పటేల్ వాపోతుంది. ప్రియుడు విక్రమ్ భట్ కోసం తల్లితండ్రుల్ని సైతం ఖాతరు చేయకుండా కోర్టుకెక్కిన అమీషాకు అన్నీ ఎదురు దెబ్బలే తగిలాయి. ఆస్తి కోసం ఆమె కోర్టు కెక్కి రోడ్డున పడ్డాక ఇప్పటికీ చెప్పుకోదగ్గ సినిమా అవకాశాలు రాలేదు. స్నేహితుడు అమీర్‌ఖాన్ కోసం ప్రాముఖ్యం లేకపోయినా 'ది రైజింగ్'లో నటించింది. దీంతోపాటు వచ్చిన అవకాశాలు చేజారి పోయాయి. తనతో 'గదర్' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని తీసిన దర్శక, నిర్మాత అనిల్ శర్మతో పెట్టుకొన్న గొడవ వల్ల ఆయన తాజా చిత్రం 'అప్నా'లో నటించే ఛాన్స్ కత్రినా కైఫ్‌కు దక్కింది. దీంతో అమీషా ఇప్పటికే చాలా నష్టపోయాను. ఇకపై ఏ విషయంలోనూ తలదూర్చకూడదనే నిర్ణయానికొచ్చానంటుంది.

నవ్వించడం కష్టం

హాట్‌గర్ల్ రిమ్మీసేన్ ఇపుడు కామెడీ పాత్రలు పోషిస్తోంది. 'క్యోంకీ' చిత్రంలో సల్మాన్ ప్రేయసిగా విషాద పాత్ర చేసి, దీవానే హుయే పాగల్‌లో కామెడీ రోల్‌లో కనిపించిన ఆమె గ్లామర్ పాత్రల కంటే కామెడీ పాత్రలు చేయడం కష్టమంటోంది.

కొరవ 11వ పేజీలో

మీ కోసమే ఈ అందం

మొదట్లో కుంది గెటప్స్‌లో కనిపించిన ఇషాడియోల ప్రస్తుతం సెక్సీ గర్ల్‌గా పేరు తెచ్చుకొంది. తీర్చిదిద్దిన ఒంటి ఒంపులతో మునుపటి కంటే మరింత అందంగా కనిపిస్తున్నది. ఈ సంగతి అడిగితే మగవాళ్ల చక్కని శరీరాన్ని చూసేందుకు ఇష్టపడతారు. సినిమాల కోసమే నేనిలా తయారయ్యా. నిజానికి సెక్సీగా వుండాలని నేననుకోను. ఇవాళ నా శరీరాన్ని సన్నగా మార్చుకోవే

ఇషాడియోల్

సరికి సెక్సీగా వున్నావంటున్నారు. నేనింకా అమ్మ కుట్టినే. ఇండస్ట్రీలో కావలసినంతమంది సెక్సీ తారలున్నారు. వారితో పోటీ పడాలని నేనే మాత్రం అనుకోవడం లేదు. నటించేందుకే నేని క్కడకు వచ్చా. నటన అనేది నా రక్తంలోనే వుంది. కానీ ఇవాళ అంతా 'సెక్సీ' ట్రెండే నడుస్తున్నది. నా దేహాన్ని దక్కగా మలచుకొనే సరికి అంతా నాపై సెక్సీ అనే ముద్ర వేస్తున్నారు. నేనేం చేయను. ఒకవేళ ఆ ముద్ర నాకు ఉపయోగపడితే మంచిదేగా అని చెప్పుకొచ్చింది ఇషా.

వెండి తెరపై ఛాంపియన్

గరం మసాలా చిత్రంలో హాట్ హాట్ డ్యాన్స్‌లతో ప్రేక్షకుల గుండెల్లో గుబులు పుట్టించిన సీతా చంద్రది పాట్నా బిసిబిసి హమ్ హైనా, బడియా నెట్‌వర్క్ పార్కర్ పెన్స్ యాడ్స్‌ద్వారా పాపులర్ అయిన సీతా బాస్కెట్ బాల్, కైక్వాండో ఆటల్లో ఛాంపియన్. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో భారత్ తరపున పాల్గొంది. ఆటలాడ్డం వల్లే తనలో ఆత్మవిశ్వాసం ఇనుమడించిందంటుంది.

కలలరేడు కనిపించాడు

ఫరాన్ అజ్మీ పరిచయంతో తన జీవితమే మారిపోయిందంటుంది అయేషా. సినిమాలలో తీరిక లేకున్నా ప్రేమ జీవితానికి సమయం కేటాయించను ఆమె వెనుకాడడం లేదు. నా జీవితంలో ఫరాన్ రాక చాలా ఆనందాన్ని నింపింది. అతను పరిచయం కాక ముందు నా ఫీలింగ్స్‌ను అర్థం చేసుకొనే యువ

అయేషా ఆనందం

కుడు తారసపడితే బాగుండునని కలలు కనేదాన్ని. ఫరాన్ సరిగ్గా అలాంటి వాడే. ఇక పెళ్లంటారా ఆ సంగతి విధికే వదిలేస్తున్నా అంది. ఆ మధ్య విడుదలైన 'హోమ్ డెలివరీ'లో చేసిన మోడరన్ గర్ల్ పాత్ర గూర్చి మాట్లాడుతూ భవిష్యత్తులో నాకు ఒక కుటుంబం ఏర్పడుతుందన్న సంగతిని ఎక్స్‌పోజింగ్ చేయాల్సిన అవసరం కలిగినప్పుడు మనసులో పెట్టుకుంటా. అందుకే ఆ విషయంలో నాకంటూ కొన్ని పరిమితులు విధించుకొన్నానంది.

వలువలు వలవమన్నాడు

నా తుమ్ జానోనా హమ్ సినిమా ఆడిషన్ సందర్భంగా తనను దర్శకుడు అర్జున్ సబ్‌లోక్ దుస్తులు తీయమన్నాడని హీరోయిన్ రాఖీసావంత్ చెప్పడంతో ఈ వ్యవహారమై రచ్చ రేగింది. ఈ విషయమై దర్శకుడు అర్జున్ మాట్లాడుతూ నా సినిమాలో ఏ పాత్రకైనా స్కిన్‌షో అవసరమైతే ఆ పాత్రను చేసే

రాఖీసావంత్ ఆవేదన

నటి అందుకు సరిపోతుందో లేదో చూసుకోవాలి. ఇది నా తొలి సినిమా; హీరోయిన్లుగా చాలామంది హాట్ బేబీలు కావాలి. అందుకే ఈ ఆడిషన్. అయితే రాఖీని గానీ, మరొకర్ని గానీ వ్యక్తిగతంగా నేను ఆడిషన్ చేయలేదు. రాఖీ ఆడిషన్ నా అసిస్టెంట్ మరియా నిర్వహించింది. కురచ దుస్తుల్లో నటించే రాఖీ, అర్జున్ మీద దుమారం ఎందుకు లేవదీసిందో అర్థం కావడం లేదు.

నా ఎళ్లునా ఇష్టం

హీరోయిన్ నేహా ధూపియా మోడలింగ్ ద్వారా సినిమాల్లో అడుగు పెట్టి ఇప్పుడు హాట్ ఫేవరెట్‌గా పరిశ్రమలో స్థిరపడిపోయింది. ఖయామత్ నుంచి క్యా కూల్ హై హమ్ సినిమా వరకు అతి పొడుపుగా దుస్తులు వేసుకొని జనాన్ని రెచ్చగొట్టిన నేహా 'జూలీ' సినిమాతో సంచలనం

కొరవ 11వ పేజీలో

జై చిరంజీవ "జై" కొట్టలేకపోయాడు

'జై చిరంజీవ' ఇప్పుడు చిరంజీవి అభిమానులు జపిస్తున్న తారక మంత్రమిది. అయినా 'జై చిరంజీవ' చిరంజీవిని జేకొట్టడం కాదు. ఇప్పటికే రామనామం జపిస్తూ చిరంజీవిగా నిలిచిపోయిన రామభక్త హనుమంతుడికి జేజేలు చెప్పటం. సూక్ష్మ రూపం నుంచి విశ్వరూపం దాల్చిన హనుమంతుడి భక్తి రూపం అమోఘం. అలాగే చిన్న పాత్రతో సినిమా రంగంలో కాలుపెట్టి పెద్ద పెద్ద హీరో పాత్రలకు ఎదిగిపోయి, వెలుగొందుతున్నాడు. మెగాస్టార్‌గా కీర్తి శిఖరం అందుకున్నాడు హీరో చిరంజీవి. అనునిత్యం చిరంజీవి పేరును అంటి పెట్టుకొని వున్నందుకు 'మెగాస్టార్' ట్రైటిల్ తనను తానే మెచ్చుకుంటూ వుంటుంది. చిరంజీవి హీరోయిజానికి పులకించి పోతూ వుంటుంది.

'చిరంజీవ' అంటూ చిత్రం పేరు వున్నా అది చిరంజీవికి సంబంధించినది కాదు. రామభక్తుడిగా చిరంజీవిగా నిల్చిపోయిన ఆంజనేయుని దృష్టిలో పెట్టుకొని చిత్రానికి ఈ పేరు పెట్టబడింది. ఈ చిత్రంలో కొన్ని సన్నివేశాల కోసం ప్రత్యేకంగా అరవై అడుగుల ఎత్తున ఆంజనేయ విగ్రహాన్ని నిర్మించారు. చిత్రంలో ఈ విగ్రహం దాన్ని అనుసరించి వచ్చే సన్నివేశాలు కీలకంగా వున్నాయి. చిత్రం పతాక సన్నివేశంలోనూ ఆంజనేయులు విగ్రహం ప్రస్తావనకు వస్తుంది.

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరుగోపాలరావు

కథలో మెగాస్టార్ చిరంజీవి పాత్ర ముఖ్యమైంది. కథ ఆయన చుట్టూ అల్లబడింది. ఆ పాత్ర పేరు సత్యనారాయణ. అందరూ సత్తి అని పిలుస్తుంటారు. అమలాపురం అనే పల్లెటూరు అతనిది. ఏడవ తరగతి వరకు చదివాడు. మంచివాడు, బహుమొండి, పట్టుదల కలవాడు. ఆ పాత్రలో చిరంజీవి సీరియస్ సన్నివేశాల్లో కూడా వినోదం వెదజల్లాడు. దర్శకుడు విజయభాస్కర్ ఆ పాత్రను హాస్య ధోరణిలో తీర్చాడు.

త్రివిక్రమ్ రచనలో పట్టులేదు. కథలో విషయం తక్కువ. మామూలు ధోరణిలో హీరో, విలన్ల ఘర్షణతో కథ సాగుతుంది. చిరంజీవి నటించిన సత్తి పాత్ర తప్ప మిగతా పాత్రలన్నీ నిరర్థకంగా వున్నాయి. బ్రహ్మానందం, ధర్మవరపు, ఎంఎస్ నారాయణ, వేణుమాధవ్ వంటి హాస్య నటులున్నా, చిరంజీవి విరజిమ్మిన హాస్యం ముందు వారి హాస్యం బలాదూర్. విలన్లుగా జయప్రకాష్‌రెడ్డి, అర్బాజ్ ఖాన్

కొరవ 11వ పేజీలో

అయేషా పెళ్లి పిమేషా

సూపర్ చిత్రంలో హీరోయిన్ అయేషా టకియాకు షాపింగ్ పిచ్చి. షూటింగ్‌లో గ్యాప్ దొరికితే షాపింగ్‌కు వెళ్లిపోతుంది. ఈ పిచ్చితోనే ఒకసారి షాపింగ్ చేస్తూ పర్స్ పోగొట్టుకొని నానా తంటాలు పడినా తనకు బుద్ధి రాలేదని ముద్దు ముద్దుగా చెబుతోంది. మార్చి ఆఖరు కల్లా షూటింగులన్నీ పూర్తి చేయాలంటూ దర్శక, నిర్మాతలతో అయేషా గొడవకు దిగుతోంది. వున్నట్టుండి ఆమె ఎందుకిలా చేస్తోందని ఆరాతీస్తే పెళ్లి విష

కొరవ 11వ పేజీలో

సూటింగ్స్, షర్టింగ్స్, జెంట్స్ రెడీమేడ్స్‌పై
50%
వరకు
బంపర్ డిస్కౌంట్
ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే.
వివిధ జంక్షన్
కావూరిపేట, నెల్లూరు.
@ 2309199, Cell : 93953 77495

సంక్రాంతి శుభాకాంక్షలు
ప్రజల మనిషి, ప్రజా సమస్యల పట్ల ముందుండే మా నాయకుడు
శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి గారికి
నూతన సంవత్సరి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ...
E. సుధాకర్‌రావు
టెంపుల్ ఇన్స్‌పెక్టర్,
జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ



శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు
శాసనసభ్యులు, కోవూరు

వారఫలాలు

తేది 7-1-2006 నుంచి 13-1-2006 వరకు మీనంలో రాహువు; మేషంలో కుజుడు; కర్కాటకంలో శని; కన్యలో కేతువు; తులలో గురువు; ధనుస్సులో రవి, బుధులు; మకరంలో శుక్రుడు; మేష, వృషభ, మిథున రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

మీరు చేసే తొందరపాటు నిర్ణయాలను ఇతరులు సర్దుబాటు చేస్తారు. వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాల వారికి ఆదాయం బాగుంటుంది. స్థిరాస్తులు, షేర్ల మీద ఆదాయముంటుంది. కొత్త వ్యాపారాలకు, పెట్టుబడులకు అవకాశాలుంటాయి. శుభకార్య ప్రయత్నాలుంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. మీరు తలపెట్టే పనులు సజావుగా సాగుతాయి. విద్యార్థులకు మంచి అభివృద్ధి వుంటుంది. అయితే బాగా కష్టపడాలి. వారాంతంలో శుభవార్తలు వింటారు. ఇతరులకు మాట, ఆర్థిక సహాయం చేస్తారు. స్వల్ప ప్రయాణాలుంటాయి.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

పనులన్నీ అనుకూలంగా జరుగుతున్నట్లుగా వుంటాయి గాని ప్రయోజనాలు కనిపించవు. రుణాలు చెల్లిస్తారు. వృత్తి, వ్యాపార రంగాలలో ఆశించినంత ఆదాయం వుండదు. వ్యవసాయ రంగాల వారికి కొంత మేలుగా వుంటుంది. ఆర్థికాభివృద్ధి ప్రయత్నాలకు ఆటంకాలుంటాయి. మీరు ముందు ఎక్కువ ఒత్తిడికి లోనవుతారు. మీ మంచితనంపై అపనిందలు పడే అవకాశముంది. కోర్టు వ్యవహారాలు, కుటుంబ సమస్యలను దాటవేయాలి. విద్యార్థులు బాగా కృషి చేయవలసి వుంటుంది. ఆరోగ్యం కూడా సరిగా వుండదు.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

మీ పనులు, నిర్ణయాలు కొంతమందికి ఇబ్బందులు కలిగించి విభేదాలు చోటు చేసుకొంటాయి. వృత్తి, వ్యాపార రంగాలలో సామాన్య ఆదాయముంటుంది. అధికార వర్గ సహకారం బాగుంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు వెనుకబడతాయి. ఆరోగ్యం కూడా సరిగా వుండదు. భూములు, ఆస్తి వ్యవహారాలను వాయిదా వేయాలి. ఇతరుల సలహాల వల్ల చిక్కులుంటాయి. విద్యార్థులకు మాత్రం మంచి ప్రగతి వుంటుంది. పాత బాకీలు కొంత, రుణాలు కొంత పరిష్కారమవుతాయి. రాజకీయ వర్గాల వారు జాగ్రత్తగా వుండాలి.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

సొంత విషయాలు, ఉద్యోగ విషయాలలో నిర్ణయాలు తీసుకోలేక మనస్సు ఊగిసలాడుతుంది. వాణిజ్య, ఉద్యోగ అవకాశాలు ఆలస్యమవుతాయి. వారాంతంలో కుటుంబ సభ్యులు, మిత్రులతో విభేదాలు చోటు చేసుకొంటాయి. ఆదాయం, ఖర్చులు సమానంగా వుంటాయి. వస్తు నష్టం లేదా బంధువుల అనారోగ్య విషయ వార్తలు వింటారు. స్థిరాస్తుల క్రయ విక్రయాలు నిర్ణయమవుతాయి. ఉద్యోగ పరంగా పని పెరుగుదల, అధికారుల ఒత్తిడి ఎక్కువగా వుంటుంది. పెట్టుబడి రంగాల నుంచి స్వల్ప లాభాలు, పెళ్లి ప్రయత్నాలు ముమ్మరమవుతాయి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఆర్థికంగా బాగుంటుంది. కొత్త వ్యాపార ప్రయత్నాలు చేస్తారు. వృత్తి రంగాలలో మీ సామర్థ్యానికి తగ్గ అవకాశాలు లభిస్తాయి. అయితే పనులన్నీ నిదానంగా జరుగుతాయి. కుటుంబంలో ఒకరికి అనారోగ్య బాధ వుంటుంది. బాకీలు, ఆస్తి వ్యవహారాలలో తగాదాలుంటాయి. ఉద్యోగులకు, అధికారుల సహకారం బాగుంటుంది. కొత్త ఉద్యోగాలకు ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహన రిపేర్లు, వస్తువు పోగొట్టుకోవడం జరుగుతుంది. స్త్రీ మూలక వివాదాలు రాకుండా జాగ్రత్త పడాలి. విద్యార్థులకు చదువుపై శ్రద్ధ పెరుగుతుంది.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

స్వయంకృతాపరాధం వల్ల కొన్ని పనులు చెడగొట్టుకొంటారు. పెండింగ్‌లో వున్న పనులు ముందుకు సాగుతాయి. కొత్త సాంకేతిక ఉద్యోగాల ప్రయత్నాల నిర్ణయమై, దూర ప్రయాణాలుంటాయి. పెట్టుబడుల నుంచి ఆదాయం పెరుగుతుంది. వృత్తి, వ్యాపార, ఉద్యోగ రంగాల వారికి ఆదాయం బాగుంటుంది. ఆత్మీయులకు అనారోగ్య బాధలుంటాయి. విలువైన వస్తువులు కొంటారు. ఉద్యోగులకు అధికార వర్గంలో పలుకుబడి వుంటుంది. సహచరులు, అల్పులతో తగాదాలుంటాయి. కుటుంబ సౌఖ్యం, విద్యా ప్రగతి బాగుంటుంది.

పంచాంగం

8 ఆదివారం శుక్రమౌఢ్యమి ప్రారంభం. 13తేది శుక్రవారం భోగి పండుగ. 14తేది శనివారం మకర సంక్రాంతి. అపరాహ్ణం నుంచి తర్పణాదులు జరుపుకోవాలి. 15తేది ఆదివారం కనుమపండుగ.

జనవరి తిథులు

పుష్యమాస శుద్ధ

7 శని అష్టమి ప.4.21గం.ల వరకు
8 ఆది నవమి ప.2.25గం.ల వరకు
9 సోమ దశమి ప.1.30గం.ల వరకు
10 మంగళ ఏకాదశి ప.12.42గం.లవరకు
11 బుధ ద్వాదశి ప.12.21గం.ల వరకు
12 గురు త్రయోదశి ప.12.23గం.లవరకు
13 శుక్ర చతుర్థశి ప.1.15గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు,స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

అన్ని రంగాల వారికి రాబడి తృప్తికరంగా వుంటుంది. కొత్త వ్యాపారాలకు, కాంట్రాక్టులు పొందడానికి ప్రయత్నిస్తేనే ఫలితం దక్కుతుంది. పెట్టుబడులు, షేర్ల వల్ల లాభాలుంటాయి. అనుకోకుండా వస్తులాభం, డబ్బు గాని లభిస్తుంది. విదేశ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనవసర వివాదాలలో చిక్కుకొనే అవకాశముంది. స్థిరాస్తుల క్రయవిక్రయాలు, కుటుంబ సంపద పంపకాలు పరిష్కారమవుతాయి. ప్రభుత్వ పరంగా రుణాలు, పర్మిషన్లు లభిస్తాయి. కుటుంబ సభ్యులకు కొద్ది అనారోగ్యం కల్గుతుంది. వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా వుండాలి. దైవ కార్యాలలో పాల్గొంటారు.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

కుటుంబ వ్యవహారాలలో సమస్యలు వస్తాయి. ఉద్యోగ నిర్వహణలో కూడా జాగ్రత్తగా వుండాలి. ఆదాయం సామాన్యంగా వుంటుంది. ఆడంబరాలకు, పనులు జరుపుకొనే దానికి ఖర్చు ఎక్కువవుతుంది. ప్రభుత్వ పరంగా అప్పులు పొందుతారు. ఉద్యోగ ప్రయత్నాలు, ప్రయాణాలకు ఆటంకాలుంటాయి. బంధుమిత్రుల నుంచి ఆశ్చర్యం గొలిపే విషయాలు వింటారు. వాహనాలు, అజాగ్రత్త వల్ల శరీరానికి గాయాలు తగులుతాయి. కొత్త వెంచర్స్‌కు తొందరపడవద్దు. సన్నిహితులు, అధికారుల వల్ల ఇబ్బందులు కల్గుతాయి. అనవసర జోక్యాల వల్ల మనస్సు బాధపడుతుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

వృత్తి, వ్యాపార, పెట్టుబడి రంగాల వారికి మంచి ఆదాయం వుంటుంది. కొత్త వస్తువులు కొంటారు. వ్యాపారం, ఉద్యోగ రంగాలలో కొత్త అవకాశాలు వస్తాయి. రావలసిన బాకీలు కొంత లభిస్తాయి. పెండింగ్ వ్యవహారాలు వేగంగా సాగుతాయి. ఆరోగ్య లోపం స్వల్పంగా వుంటుంది. పిల్లల వల్ల చిన్న చిన్న తగాదాలుంటాయి. శుభవార్త వింటారు. ప్రముఖుల పరిచయం కలుగుతుంది. దూర ప్రయాణాలు లాభిస్తాయి. విద్యార్థులకు మంచి ప్రగతి వుంటుంది. బంధువర్గం కొంత పాత వ్యవహారాలను వెలికితీసి ఇబ్బంది పెడతారు. శుభకార్య నిర్ణయాలు జరుగుతాయి.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

చిన్న చిన్న విషయాలపై మనస్పర్థలు కల్గుతాయి. మీ పనులన్నీ స్వల్ప ఆటంకాలతో జరుగుతుంటాయి. వృత్తి, వ్యాపారాలలో రాబడి తగ్గుతుంది. వ్యవసాయ, పెట్టుబడులు, షేర్ల రంగాలలో రాబడి పెరుగుతుంది. అధికారుల వల్ల చిక్కులుంటాయి. శుభకార్యాల పట్ల శ్రద్ధ చూపుతారు. ఇతరులకు సలహాలు, శ్రమరూపంలో సహాయ పడతారు. బాకీల వసూలు జరగకపోవచ్చు. ముందుగా ఇచ్చిన హామీల వల్ల నిందింప బడతారు. వారాంతంలో శ్వాసకోశ రుగ్మతలతో బాధ పడతారు. ఉద్యోగ, సాంస్కృతిక సమావేశాలలో పాల్గొంటారు.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

అమ్మకాలు, కొనుగోలులో కొద్ది పేచీలుంటాయి. కుటుంబంలో మీ ఆలోచనలు జరగకపోవచ్చు. అన్ని రంగాలలో ఆదాయం బాగుండి కొత్త వస్తువులు కొంటారు. బంధుమిత్రులతో విందు వినోదాల కాలక్షేపం వుంటుంది. అధికారుల సహాయంతో పనులు సాధించుకొంటారు. శుభకార్య ప్రయత్నాలు ఫలించవు. రాబడి పెంచుకొనే ప్రయత్నాలలో కొద్ది ఆటంకాలు ఎదురవుతాయి. బంధుమిత్రుల సందడి బాగుంటుంది. విద్యార్థులకు మంచి శ్రద్ధ వుంటుంది. కుటుంబ వ్యక్తులలో ఒకరికి కొద్ది అనారోగ్యముంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలు ఆశాజనకంగా వుండి ఆదాయం పెరుగుతుంది. కొత్త కాంట్రాక్టులు, పెట్టుబడులలో ముందు వెనుకలు ఆలోచించి చేయాలి. పనులన్నీ ఆటంకాలతో సాగుతాయి. కొత్త పరిచయాలు, బంధుమిత్రుల రాకపోకలుంటాయి. రుణాల వత్తిడి కొద్దిగా తగ్గుతుంది. విసుగు, ఒత్తిడి ఎక్కువగా వుండి నలుగుతుంటారు. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూల ఫలితాన్నిస్తాయి. శుభకార్యాలకై ప్రయత్నాలు సాగించడానికి మంచి సమయం. దూర ప్రయాణాలుంటాయి. అధికారుల సహకారం బాగుంటుంది. పిల్లలకు కొద్ది అనారోగ్యముంటుంది.

జనవాణి

3వ పేజీ కొరవ

ఖాళీగా సింహపురి ఎక్స్‌ప్రెస్

పనబాక లక్ష్మి గారు సింహపురి ఎక్స్‌ప్రెస్‌ను ఏ ముహూర్తాన ప్రారంభించారో గాని ఆ రోజు నుంచి ఈ రైలు సక్రమంగా నడవడమే లేదు. ఏ రోజు రైలు కచ్చితమైన సమయానికీ రావడం లేదు. ఖాళీగా నడుస్తున్నది. దీన్ని చెన్నై లేదా తిరుపతి వరకు పొడిగిస్తే రైల్వేశాఖకు లాభసాటిగా వుంటుంది.

నెల్లూరు *హరినాథరావు*

లంచం... తప్పెవరిది?

లంచం అనేది తప్పుడు పనే. లంచం అనే విషయంలో ఇద్దరు కారకులు. ఒకరు ఇచ్చేవారు; రెండు తీసుకొనేవారు. బాధ్యత ఇద్దరిదీ సమానమే. అలాంటప్పుడు తీసుకునే వారిని మాత్రమే అందుకు బాధ్యత అని నేరం మోపడంలో ఎంత వరకు న్యాయం వుందో ఆలోచించండి. ఒక పనికి గాని, కాంట్రాక్టుకు గాని, ఉద్యోగం ఇచ్చేందుకు గాని ఒక అధికారి లంచం తీసుకొన్నాడు అంటారు. మొట్ట మొదట లంచం ఇచ్చేవాడు ఆ అధికారిని కలిసి నాకు పలాన పని వుంది; నేరుగా అసలైన దారిలో ఆ పని కాదు; అడ్డదారిలో మాత్రమే ఆ పని అవుతుంది. చేసి పెట్టండి. మీ రుణం మేము ఉంచుకోము అని చెప్పి బేరం కుదుర్చుకుంటారు. ప్రలోభ పెడతారు. లంచగొండి అధికారి మన జేబులో నుంచి డబ్బు పెరుక్కోవడం లేదు; మన ఇంట్లోకి వచ్చి బీరువాలో నుంచి తీసుకొని పోవటం లేదు. లంచం విషయంలో మొట్టమొదటి నేరగాడు లంచం ఇచ్చి పని చేయించుకొనేవారే. వారే ముందు శిక్షార్హులు. వారిని మాత్రం వదిలిపెట్టి తీసుకొనే వారిని మాత్రమే ఎందుకు శిక్షిస్తున్నారో అర్థం కావటం లేదు. లంచం ఇచ్చేవారిని శిక్షించడం మొదలు పెడితే ఈ దురభ్యాసం చాలా వరకు సమసి పోతుంది. ముఖ్యంగా ఎవ్వరూ లంచమివ్వడానికి ముందుకు రాకుంటే అధికారులందరూ వారు చెయ్యాల్సిన పనిని న్యాయంగా, సక్రమంగా చేస్తారు. ఈ మార్పు ఒక్కసారి రాదు. ప్రయత్నంతో ఫలిస్తుంది. మొదట ఈ ప్రయత్నం ప్రజల నుంచే రావాలి!

నెల్లూరు *తూపిలి వనమాలి*

ఏమిటీ తెలివి తక్కువ నిర్ణయం

డిగ్రీని నాలుగేళ్లు చేస్తామంటూ వాహనదారులను దోచుకొంటున్నారు. పోలీస్‌స్టేషన్ ముందు ఒక కానిస్టేబుల్ నిలబడి వచ్చేపోయే ద్విచక్ర వాహనాలను ఆపుతున్నారు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్, లైసెన్సులు, ఇన్సూరెన్స్ కాగితాలు వున్నా లేకపోయినా వంద నుంచి రెండు వందల రూపాయల వరకు ఫైన్ వేస్తున్నారు. ఫైన్ వేశాక చలానా ఇవ్వడం లేదు. ఇదేమిటంటే ఎస్పీ గారి ఆదేశమంటున్నారు. ఎక్కువ మాట్లాడితే కేసులు పెట్టి లోనికి దోస్తామంటున్నారు. ఈ దోపిడీ వ్యవహారాన్ని ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఆపమనవి.

వెంకటగిరి *కె.కృష్ణప్రసాద్*

శాసనమండలి పునరావాసం కాకూడదు

రాష్ట్రంలో శాసనమండలిని తిరిగి పునరుద్ధరిస్తున్నారు. అయితే ఇది ప్రజలు ఓడించిన వాళ్లకు పునరావాస కేంద్రంగా తయారు చేయకూడదు. పేరగాళ్లకు నిలయం కాకూడదు. నిష్పక్షంక మేధావులకు ఇష్టానంగా మారితేనే శాసనమండలి పునరుద్ధరించినందుకు ఫలితం కానవస్తుంది.

హైదరాబాద్ *ప్రొ॥నాగరాజరావు*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

బట్వాడాలు సక్రమంగా ఇవ్వడం, బోనసులు పంచడం వీటిలో కూలీల అభిమానాన్ని గూడా పొందినారు. పర్మనెంటు లీజు గూడా వీరికే యివ్వబడగలదని ఆశించబడుతున్నది.

బోన్‌మిల్ కోవూరు డిపో

నెల్లూరు మండలంలో అభివృద్ధి నొందుతున్న ఏకైక ఎరువుల వుత్పత్తి సంస్థయైన ఆంధ్ర బోన్ మిల్లు వారు, 1తేది కోవూరు స్వంత డిపో ప్రారంభించారనే వార్త, రైతులకు సంతోషదాయకంగా వుంటుంది. ఈ సందర్భంలో సంస్థ అధిపతి జి.బాలకృష్ణారెడ్డి గారు చక్కని తేనీటి విందుతో సదస్సులను సత్కరించారు.

అవి - ఇవి

అధికార వర్గం

నెల్లూరు సబ్ జడ్జిగా వుండిన ఏడివి రెడ్డి గారిని విశాఖపట్నం జుడిషియల్ జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమించి, వారికి బదులు, జమీందారీ రద్దు ట్రిబ్యునల్ సభ్యులుగా వున్న కె.వెంకటరంగయ్య గారిని నెల్లూరు సబ్ జడ్జిగా నియమించారట.

ఘాలి సుబ్బరామయ్య విడుదల

నెల్లూరు సబ్ జడ్జి గారిచే రెండు సంవత్సరాలు శిక్ష విధించబడి, జిల్లా సెషన్సు జడ్జి గారిచే ధృవపరచబడిన ఘాలి సుబ్బరామయ్య గారు హైకోర్టులో అప్పీలు దాఖలు జేసి జామీను మీద జస్టిస్ చంద్రారెడ్డి గారిచే విడుదల గావించబడిరి.

శివారెడ్డి పద్యం

"కమ్యూనిస్టు కుత్సితాంత జాతీయ
దళములోన జేర తరలినారు,
మువ్వు దెస్తదేమె? మొదటికే, కాంగ్రెసు
దొర లుషారు గుంటి దుగ్గలేదు"

(జాతీయ సేవా దళంలో కమ్యూనిస్టు కుత్సితాంతా చేరడం సందర్భాన్ని పురస్కరించుకొని రచించిన పద్యం)

– విమర్శకుడు

డ్రగ్ స్టోర్

4వ పేజీ కొరవ

మందులు పంపిణీ చేస్తున్నట్లు జాబితాలో వున్నప్పటికీ కేవలం 40 రకాలకు మించి మందులు రావడం లేదు. ప్రతి మూడు నెలలకొకసారి ప్రభుత్వాస్పత్రి నుంచి వచ్చే ఇండెంట్‌లను బట్టి మందుల సరఫరా చేయాలి. గుండెనొప్పి, ఆస్మా, బిపి, సుఖ వ్యాధులకు వినియోగించే మందుల కొరత బాగా వుంది. నెల్లూరు పెద్దాస్పత్రి నుంచి 10వేల ఓవరాన్ ఇంజక్షన్లు కావాలని ఇండెంట్ పెడితే 500 ఇచ్చినట్లు తెలిసింది. గాయాలకు వాడే మందులు అసలు పంపిణీ చేయలేదు. ఆస్మా రోగులు ఈ సీజన్‌ను మందులు లేకుండా గడపాలంటే భగవంతునిపై భారం వేయక తప్పదు. బోదకాలు నివారణ మందులు సరఫరా చేయడం లేదు. రాష్ట్ర డ్రగ్ స్టోర్ నిర్వాహకులు, జిల్లా డ్రగ్ స్టోర్ నిర్వాహకుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా ఇష్టమొచ్చిన మందులు పంపేస్తున్నారు. దీనిమూలంగా కొన్ని మందులు నిరర్థకమై పోతున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఈ వ్యవహారమై దృష్టి నిలిపి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సి వుంది.

సమీరాది హత్య? ఆత్మహత్యా??

నెల్లూరు రంగనాయకులపేటకు చెందిన హిందీ టీచరు సమీరా (22) అనుమానాస్పద మృతిపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రంగనాయకుల పేట ఇసుకదిబ్బ ప్రాంతానికి చెందిన సమీరా, అల్లూరు మండలం శంభునిపాళెం గ్రామం



వెంకటాచలం మండలం నిడిగుంటపాళెంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రవిచంద్ర దంపతులు. ప్రక్కన శిబిర నిర్వాహకుడు అమెరికాలో స్థిరపడ్డ డాక్టర్ ననమాల ప్రేమ్‌సాగర్‌రెడ్డి దంపతులున్నారు.

లోని ప్రాథమిక పాఠశాలలో టీచరుగా పనిచేస్తుండేది. మూడు నెలల క్రితం సమీరాకు గుంటూరు జిల్లా పొన్నూరు వీవర్స్ కాలనీకి చెందిన బాజీతో వివాహమయ్యింది. రెండు నెలల పాటు సాఫీగా జరిగిన వీరి కాపురంలో ఏం జరిగిందో ఏమో కలతలు రేగడం, పది రోజుల క్రితం సమీరా ఉరేసుకొని శవమై కనపడింది. భర్త పెట్టే బాధలు భరించలేక చనిపోయిందా? జీవితంపై విరక్తి పుట్టి ఈ పని చేసిందా? అనే సందేహాలు కల్గుతున్నాయి. సమీరా పిరికి యువతి కాదని ఆమెతో కలిసి పనిచేసే ఉపాధ్యాయులు చెబుతున్నారు. తల్లితండ్రులు మాత్రం సమీరా శవాన్ని గుట్టుచప్పుడు కాకుండా ఖననం చేసి, అల్లుడికి పెళ్లి సమయంలో తామిచ్చిన మొత్తాలు తిరిగి ఇచ్చేటట్లు ఒప్పందాలు చేసుకొన్నట్లు ప్రచారంలో వుంది. ఈ విషయమై విచారణ జరపమని సమీరా స్నేహితులు హోంమంత్రి జానా అవినీతి అక్రమాలపై దృష్టి సారించినట్లే స్వంత శాఖలోని అవినీతిపై కూడా మనసు పెట్టాల్సి వుంది.

కమిషనర్‌కు కండీషన్ బెయిల్

కాంట్రాక్టర్ వద్ద లంచం తీసుకొంటూ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ ఉమాపతికి ఎసిబి ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ముత్యాలనాయుడు కండీషన్ బెయిల్ ఇచ్చారు. కోర్టు తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఆయన తిరుపతి పట్టణంలో వుండి ఉదయం, సాయంత్రం అక్కడి డిఎస్పీ ముందు హాజరు కావాలని షరతులు విధించారు. డిసెంబరు 23తేది లంచం తీసుకొంటుండగా ఎసిబి అధికారులు అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పర్చడంతో ఉమాపతిని రిమాండ్‌కు పంపారు. అప్పటి నుంచి ఆయన నెల్లూరు సెంట్రల్ జైలులోనే వున్నారు. బెయిల్ కోసం పలుమార్లు దరఖాస్తు చేయగా న్యాయమూర్తి కొట్టివేశారు. 2తేది బెయిల్ మంజూరైనా జామీను పత్రాలు సరిగ్గా లేవని న్యాయమూర్తి చెప్పడంతో వాటిని సరి చేసి తిరిగి సమర్పించడంతో 3తేది కమిషనర్ జైలు నుంచి బయట పడ్డారు.

లోక్‌సత్తా జిల్లా కార్యవర్గం

లోక్‌సత్తా జిల్లా కార్యవర్గ ఎన్నికలు 3తేది జరిగాయి. అధ్యక్షునిగా వి.అరుణాచలం, ఉపాధ్యక్షులుగా పి.జానకిరామిరెడ్డి, డాక్టర్ ఎస్‌పిఎన్‌రెడ్డి, ధనలక్ష్మి, కార్యదర్శిగా ఎం.సంగమేశ్వరరావు, సహకార్యదర్శులుగా ఎన్.సునీల్‌కుమార్, ధర్మాపసాద్, ఎం.మాలకొండారెడ్డి, కోశాధికారిగా జి.శేషయ్య ఎన్నికయ్యారు. లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి కోదండరామారావు ఎన్నికలకు పర్యవేక్షకునిగా వ్యవహరించారు.

దొంగోళ్లు

4వ పేజీ కొరవ

దారి మళ్లిస్తున్నారు. జన సంచారం లేని ప్రాంతాలకు తీసుకెళ్లి కత్తి చూపించి చంపేస్తామని బెదరించి ఒంటి మీద నగలన్నీ వలచుకొని వదిలేస్తున్నారు. ఇటువంటి దోపిడీలు ఎక్కువ గావడంతో ఎస్పీ శివధర్‌రెడ్డి వీరిని పట్టుకొనేందుకు మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేశారు. వీరిలో ఐదు మంది ఆటో డ్రైవర్లు నెలలో వారం పది రోజులు ఆటో వేసి మిగిలిన రోజుల్లో జల్సాగా ఖర్చులు పెడుతూ కనిపించారు. దీంతో వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా మూడు నెలల్లో చేసిన నేరాలను ఒప్పుకొన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఆటో డ్రైవర్లపై కూడా ఎస్పీ దృష్టి కేంద్రీకరిస్తే బాగుంటుంది.

ఎసిబి దడదడలు

4వ పేజీ కొరవ

అధికారులు తీవ్ర స్థాయిలో అవినీతి పాల్పడ్డారు. ఎసిబి అధికారులు రికార్డులను ప్రాథమిక పరిశీలన జరిపినప్పుడే పలువురు అధికారులు చూపిన చేతివాటాలు బయటపడ్డాయి. ఇక్కడే వుంటే తమ వుద్యోగాలు పోగొట్టుకోవాల్సి వస్తుందని, బయటపడిపోతే ఎలాగోలా తప్పించుకోవచ్చనేది పలువురి ఆలోచనగా వున్నట్లుంది. ఎమ్మెల్యే, ఆయన ముఖ్య అనుచరులు, అధికార పార్టీ సీనియర్ కార్పొరేటర్లు, ప్రతిపక్ష కార్పొరేటర్లు, ఇండిపెండెంట్ కార్పొరేటర్లు పనుల విషయమై తమపై చేస్తున్న ఒత్తిడి భరించలేక పోతున్నట్లు సిబ్బంది ఇపుడు వ్యాఖ్యానిస్తున్నారు. అందరూ చెప్పినట్లు పనులు చేస్తూ అధికారులు అవినీతికి పాల్పడడం నేర్చుకోవడం మూలంగానే నెల్లూరు కార్పొరేషన్ గబ్బు పట్టి పోయింది.

పాదుపులక్ష్మి

4వ పేజీ కొరవ

ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని పొదుపులక్ష్మి గ్రూపులకు రుణాలివ్వడంపై బ్యాంకర్లలో అనాసక్తి వుంది. నగరంలో 1300 పొదుపులక్ష్మి గ్రూపులు కలిసి పది కోట్ల రూపాయలు పొదుపు చేసి వున్నారు. వీరు బ్యాంకర్ల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. వీరికి రుణాలు ఇప్పించే విషయమై కార్పొరేషన్ అధికారులు గాని, ఆర్డీఓ వంటి వారు గాని చొరవ తీసుకోవడం లేదని పొదుపులక్ష్ములు వాపోతున్నారు. దీంతో నగరంలోని పొదుపులక్ష్మి గ్రూపులన్నీ నిశ్చలస్థితికి వచ్చేశాయి. మొత్తంమీద వీటి ఏర్పాటు లక్ష్యం దెబ్బతిని పోయింది. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటే తప్ప నగరంలోని పొదుపులక్ష్మి గ్రూపులు గాడిన పడేట్లు లేవు.



పెంచలకోన దేవస్థానం ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న అమరా శ్రీరాములు శ్రీమతి కుర్చిన్నవాలలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి విజయరామారాజా, రాపూరు ఎమ్మెల్యే రామనారాయణరెడ్డి మాదాసు గంగాధరం వున్నారు.

కార్పొరేటర్లు

4వ పేజీ కొరవ

కదుతుంటే అక్కడ ప్రత్యక్షమై ఏ ఇబ్బందులు లేకుండా చూడాలంటే పెద్ద మొత్తంలో మామూళ్లు ఇవ్వాలని అడుగుతున్నట్లు తెలిసింది. శానిటరీ, సిటీ ప్లానింగ్ అధికారుల వద్ద కూడా ఈ ప్రబుద్ధుడు వాటాలు అడిగాడట. మైపాడు గేటు ప్రాంతంలోని కార్పొరేటర్ శానిటేషన్ మస్టరు వేసే ప్రాంతానికి వెళ్లి సిబ్బంది తాను వచ్చే వరకు వెళ్లకూడదని హుకుం జారీ చేశాడట. శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎక్కువ మంది కూలీలను ఉపయోగిస్తున్నట్లు రికార్డుల్లో వ్రాస్తున్నందున తనకు మామూళ్లు ఇవ్వమని అడిగాడట. లక్షలు ఖర్చు పెట్టి గెల్చిన తాము ఆ మొత్తాలను తిరిగి రాబట్టుకోవాలంటే ఈ పద్ధతులు అవలంభించక తప్పదని వీరు వ్యాఖ్యానిస్తున్నట్లు తెలిసింది. వీరితో పాటు పొదలకూరురోడ్డు ప్రాంతంలో గెల్చిన బిజెపి కార్పొరేటర్ భర్త జత కలిసినట్లు తెలిసింది. కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పడి మూడు నెలలు కాకమునుపే కార్పొరేటర్లు ఈ విధమైన గిల్లుడికి దిగడం సర్వత్రా చర్చనీయాంశమయ్యింది. ఎన్నికైన కొత్తల్లోనే ఈ విధంగా తయారైతే భవిష్యత్తులో వీరెంత అవినీతి చక్రవర్తులవుతారో ఏమో?

దర్జారాయుళ్లు

4వ పేజీ కొరవ

కొన్నారు. బోసుబొమ్మ సెంటర్ కార్పొరేషన్ స్థలం కబ్జా చేశారు. దురాక్రమణల పాలైన స్థలాలకు విముక్తి కల్పించడంతో పాటు, మిగతా ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన బాధ్యత జిల్లా వున్నతాధికారులపై వుంది.

అయేషా పెళ్లి

9వ పేజీ కొరవ

యం బయటపడింది. నిజమేనా అంటే వయసులో ఎవరికైనా పెళ్లి అవసరమేగా అంటూ వివరాలు దాచేసింది. ముంబైలోని ప్రముఖ బొగ్గు వ్యాపారి తనయుడు ఫరాన్‌తో అయేషా త్వరలోనే ఏడడుగులు నడవబోతూంది.

నేను సై

9వ పేజీ కొరవ

గ్లామర్ విషయంలో నాకంటూ ఒక హద్దుంది. దాన్ని దాటను. పాత్రల సంగతి కొస్తే దీవానేలో చేసిన రోల్ తర్వాత కామెడీ పాత్రలు చేయడం ఎంత కష్టమో తెలిసింది. ధూమ్‌లో ఒక పాటలో కురచ దుస్తుల్లో కనిపించిన ఆమెకు వచ్చిన పేరు దృష్ట్యా ధూమ్-2 సినిమాలోనూ నటిస్తుంది. దీనితో పాటు గోల్మాల్, ఫిర్ హేరా ఫేరీ వంటి కామెడీ చిత్రాల్లో నటిస్తుంది. జనాలు మాత్రం ఆమెను హాట్‌గ్లామర్‌గానే చూడాలనుకొంటున్నారు.

నా ఇష్టం

9వ పేజీ కొరవ

సృష్టించింది. ఈ చిత్రంలో ఒక వేశ్య పాత్రను పోషించిన నేహా దారుణమైన ఎక్స్‌పోజింగ్ చేసిందంటూ మహిళలందరూ విరుచుక పడ్డారు. కానీ నేహా మాత్రం నాకు లేని బాధ మీకందరికీ ఎందుకు? నా ఇష్టం వచ్చినట్టు వుండే హక్కు నాకుంది అంటూ అందరి విమర్శలనూ నిర్లక్ష్యంగా తీసిపారేసింది. త్వరలో మరో హాట్ సినిమాతో ముందుకు రాబోతుందట.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

చురుకైన విలనీ చూపలేక పోయారు. హీరోయిన్లు భూమిక, సమీరారెడ్డిలకు ప్రాముఖ్యత లేదు. భూమిక పాత్ర కొంత మెరుగనిపిస్తుంది. మామూలు పంథాలోనే ఈ చిత్రంలోనూ ఇద్దరు హీరోయిన్లను ఏర్పరచాడు దర్శకుడు. పాత్రలను తీర్చడంలోను, సన్నివేశాలను కుదర్చటంలోను దర్శకుని ప్రతిభ కనిపించదు. చిరంజీవి జైత్రయాత్ర ఆయువు పట్టుగా పట్టుకొచ్చాడు. త్రివిక్రమ్ మాటలు ఫీటుగా లేవు. వేణు తన కెమెరాను చక్కగా ఉపయోగించాడు. 'థమ్సప్ థండర్' పాట దృశ్యాన్ని ఆకర్షణీయం చేశాడు. మణిశర్మ సంగీతంలో కమ్మదనం లోపించింది. వినాయకుడి విగ్రహం వద్ద పాడిన పాట బాగుంది.

ఉయ్యాల ఊగుతున్న చిన్న పాపను ఆటోమేటిక్ గన్‌తో కణత మీద కాలుస్తాడు. పాప చనిపోతుంది. ఆ పాపకు సత్తి (చిరంజీవి) మేనమామ. ఆ పాపను చంపిన స్మగ్లర్‌ను పట్టుకొనేందుకు సత్తి బయలుదేరుతాడు. బస్తీకి ప్రయాణం చేస్తున్న సత్తికి దుండగుల చేతిలో చిక్కుకొన్న సమీరారెడ్డి కనిపిస్తుంది. ఆమెను రక్షిస్తాడు. అలా ఒక హీరోయిన్ పరిచయమవుతుంది. విలన్లు అమెరికా చేరుకున్నారని తెలిసి, భూమిక అనే రెండో హీరోయిన్ సహాయంతో సత్తి అమెరికా చేరుకుంటాడు. అక్కడ విలన్లతో ఫైటింగ్‌లు, విలన్లను హతమార్చటం, కథనం మామూలు ధోరణిలోనే సాగుతుంది.

చిత్రానికి సంబంధించిన ఏ అంశంలోనూ బలం లేదు. కాని మెగాస్టార్ చిరంజీవి, ఆయన ఇమేజ్ చిత్రానికి బలంగా కనిపిస్తాయి.

Registered : RN 1156/57

No. PMG/VJ/9-8/03

ఏమిటీ దుర్మార్గం

మొదటి పేజీ తరువ

పెట్టాడు. దీనిపై రమణాజీ కోర్టులో చాలా వ్యాజ్యాలే నడిపాడు. కోర్టు గొడవలలో ఆ భూమి తనకు స్వాధీనం అవుతుందో లేదో తెలియక, మొత్తం భూమిని ఖాళీగా పెట్టి, ఒక మూల చిన్న వినాయక గుడి మాత్రం కట్టి, సరిపెట్టుకున్నాడు. కోర్టులో రకరకాల కేసులు నడిచిన తర్వాత, 2000 సంవత్సరం ఫిబ్రవరి 2తేది, హై కోర్టు ఒక ఆదేశం ఇచ్చింది. అప్పటి వరకు దీనిపై నడిచిన న్యాయ వివాదాలన్నిటినీ ప్రక్కన పెట్టి, నెల్లూరు సివిల్ జడ్జి కోర్టులో కొత్తగా, తాజాగా భూమి హక్కుదారులెవరు అనే దానిపై విచారణ జరగాలని ఆ ఆదేశంలో పేర్కొన్నారు.

ఈ వివాదాలిట్లా నడుస్తూ వున్న ప్పుడే, వివిధ దశలలో పలువురు పెద్ద మనుషులు ఈ భూమి తమ పరం చేసుకోవడానికి ప్రయత్నం చేశారు. కోర్టు కేసులు నడిపే స్తోమత తనకు లేదు కాబట్టి, తనకు ఎవరు సహాయం చేస్తే వారికి సగం భూమి ఇస్తాననే ఒప్పందం మీద ఎప్పటికప్పుడు కొత్త కొత్త వ్యక్తులను రంగంలోకి దింపేవాడు స్వామీజి. హైకోర్టు ఆదేశం వచ్చిన తర్వాత, స్వామీజీతో ఒప్పందం చేసుకున్న కొంతమంది, ఈ భూమిపై తమకు హక్కు వుందని; శ్రోత్రీయం దారులు దీనిని తమకు అమ్మారని; స్వామీజీ ఆధ్వర్యంలోని ఆశ్రమ కమిటీ దీనిని తమకు స్వాధీనం చేసిందని నెల్లూరు సివిల్ కోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఇందులో ఇప్పటికి రెండు కేసులను కోర్టు తోసివేసింది. అసలు భూమిపైనే స్వామీజీకి హక్కు లేనప్పుడు, ఆయన వద్ద కొనుగోలు చేసిన వారికి హక్కు ఎట్లా వస్తుందని న్యాయమూర్తి ప్రశ్నించినట్లు తెలుస్తున్నది. ఈ కేసులు వేసిన వారి నుంచి న్యాయమూర్తి తలా 12వేల రూపాయల కోర్టు ఖర్చులు కూడా ప్రభుత్వానికి కట్టించారు. అయితే కేసులు ఓడిపోయిన వారు మళ్లీ హైకోర్టుకు అప్పీల్ చేశారు. ఇంకా నాలుగైదు కేసులు జిల్లా స్థాయి కోర్టులో పెండింగ్‌లో వున్నాయి.

ఈ దశలో స్వామి వెంకట రమణాజీ మరణించారు. ఆయనకు సంతానం లేదు. భార్య మాత్రం వుంది. దానితో దాదాపు పది కోట్ల రూపాయల విలువ చేసే ఈ ఆస్తిపై కాంగ్రెస్ కార్పొరేటర్ సన్నపురెడ్డి పెంచలరెడ్డి కన్ను పడింది. ఆయన ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డికి ఎంత సన్నిహితుడో అందరికీ తెలిసిన సంగతే. స్వామీజీ మరణంతో అనాథగా మారిన ఆయన భార్యను ప్రక్కకు తప్పించి, ఆశ్రమ కమిటీలో తన సమీప బంధువులను సభ్యులుగా చేర్పించి, మొత్తం భూమి ఆక్రమించేశారు. ఎమ్మెల్యే కుద్దులోని మనుషులు కాబట్టి, తమను ఏ అధికారీ ఏమీ చేయదన్నది వీరి ధైర్యం. దాదాపు ముప్పయ్యేళ్ల పాటు స్వామీజీ చేయలేని సాహసం, పెంచలరెడ్డి ఒక్క నెలలో చేసేశాడు. ఆశ్రమ భూమిలో ఇటు నేషనల్ హైవేకి, అటు వేదాయపాళెం రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డును ఆనుకుని వున్న భూమిలో వరసగా అంగడి కొట్లు కట్టించడం మొదలు పెట్టారాయన. అంగడి కొట్లు అంటే ఇబ్బంది వస్తుందని, ఈ నిర్మాణానికి అన్నదాన సత్రం అని పేరు పెట్టారు. కోర్టు వివాదంలో వున్న భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని అడ్డగించడానికి వచ్చిన రెవెన్యూ అధికారులపై వీరు దౌర్జన్యం చేశారు. ఎమ్మెల్యే పేరు చెప్పి, భయపెట్టి, వెనక్కు పంపేశారు.

అయితే కలెక్టర్ గారికి ఈ విషయం తెలిసి, సీనియర్ అధికారులను ఆ స్థలానికి పంపి, నిర్మాణం ఆపించారట. దానితో పాటు, ఇది కోర్టు వివాదంలో వున్న భూమి అని, ఎవరూ కొనడానికి లేదు, అమ్మడానికి లేదు అని నెల్లూరు ఎమ్మార్వో ఒక బహిరంగ ప్రకటన చేశాడు. అధికారులు అంత వరకు మాత్రమే చేయగలిగారు కానీ, ఇప్పటికే కట్టిన భవనాన్ని మాత్రం కొలగించలేక పోతున్నారు. దాని తోలికి వెళ్తే ఎమ్మెల్యే కోపానికి గురికావలసి వస్తుందన్నది వారి భయం.

నూనె మిల్లు పెంచలరెడ్డి బృందం ప్రస్తుతానికి తాత్కాలికంగా నిర్మాణం ఆపివేసింది. అయితే భూమి మాత్రం తమ ఆక్రమణలోనే పెట్టుకుని వున్నారు. ఈ మొత్తం భూమిలో రోడ్డు అంచులో వున్నది పోను, తతిమాది ప్లాట్ల క్రింద అమ్మకం చేయాలన్నది వారి ప్రయత్నం. దాదాపు పది కోట్ల రూపాయల లాభం తెచ్చి పెట్టే ఆక్రమణ ఇది.

నెల్లూరు రాజకీయ సంస్కృతికి ఎప్పుడూ అలవాటు లేని దుర్మార్గమిది. ఎసి సుబ్బారెడ్డి నుంచి టి.రమేష్‌రెడ్డి వరకు ఎందరో ఎమ్మెల్యేలు నెల్లూరుకు ప్రాతినిధ్యం వహించారు. ప్రజలలో పలుకుబడి, ప్రభుత్వంలో పెత్తనం కల్గి వుండినారు. కానీ వారెవ్వరూ ఎమ్మెల్యే పదవిని ఇంత నిస్సిగ్గుగా, ఇంత బరితెగింపుగా ప్రభుత్వ భూఆక్రమణలకు, అధికారుల మీద దౌర్జన్యానికి వాడుకోలేదు. ఎసి సుబ్బారెడ్డి తలచుకుని వుంటే సగం నెల్లూరు ఆయన స్వంతం అయి వుండేది. ఆ రోజులలో ఆయనను అడిగేవాడు లేడు, అడ్డం వచ్చే వాడూ లేడు. ఆనం వెంకటరెడ్డి హయాం కూడా ఏకఛత్రాధిపత్యంతో సడి దినదే. కానీ ఆయన కూడా తన ప్రజా జీవితాన్ని స్వచ్ఛంగా గడిపాడు. అందు వల్లనే ఆనం కుటుంబానికి ఇన్నేళ్ల తర్వాత కూడా త్రాగడానికి మంచి నీళ్ల పుడు తున్నాయి. ఇంత గొప్ప వారసత్వం నుంచి వచ్చిన వివేకానందరెడ్డి భూ ఆక్రమణలకు ఆశ్రయం ఇచ్చే భ్రష్టత్వానికి ఎందుకు దిగజారుతున్నాడో అర్థమే కావడం లేదు. ఇందులో ఆయనకు వాటా వుందో లేదో మనకు తెలియదు; వుండదనే భావిస్తాము. కానీ ముఖ్యమంత్రి దగ్గర తనకున్న పలుకుబడి ఇటువంటి పాపపు పనులకు దుర్వినియోగం కావడం మాత్రం, ముఖ్య మంత్రికి కూడా మంచి పేరు తెచ్చి పెట్టేది కాదని గ్రహించలేక పోవడం దురదృష్టకరం.

ఏది ఏమైనా ఎమ్మెల్యే వివేకానంద రెడ్డి చేసింది సమర్థించుకోలేని తప్పిదం. తన మీద రాజకీయ కక్షతో తనపై వార్తలు వ్రాస్తున్నారనే పేలవమైన వాదనతో తప్పించుకోగల్గిన తప్పిదం కాదిది. ఆయన ఔనన్నా కాదన్నా, ఈ భూ దురాక్రమణకు పాల్పడింది తన అనుచరులేనన్నది జగమెరిగిన సత్యం; తన అధికారాన్ని చూసి భయపడి జిల్లా అధికార యంత్రాంగం వెనుకాముందు చూస్తున్నది కానీ, లేకుంటే ఈ పాటికి ఆ భూమిలో కట్టిన భవనాలను కూలదోసి వుండేవారన్నదీ కాదనలేని సత్యం. ప్రజలిచ్చిన రాజకీయ అధికారాన్ని రాజకీయ దౌర్జన్యాలకు వాడుకోవాలని చూడడం ద్వారా చరిత్ర హీనుడై పోతున్నాడు వివేకానందరెడ్డి. ఇప్పటికైనా చేసిన తప్పుకు ప్రజలకు క్షమాపణ చెప్పి, ఆ భూమి నుంచి తన అనుచరులను తరిమివేసి, దాన్ని ప్రభుత్వానికి స్వాధీనం చేయించడం ఆయన బాధ్యత.

మర్రి శశిధర్‌రెడ్డి

మొదటి పేజీ తరువ

నేను ఎంతకాలం వూరకే వుండిపోయేది, నా ఉనికి కూడా నేను కాపాడుకోవాలి కదా అని వ్యాఖ్యానిస్తున్నారాయన. ఇదిట్లా వుంటే సిపిఎం నేత టివి రాఘవులు రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన అవినీతి ఆరోపణలపై ఢిల్లీ పెద్దలకు వివరించడానికి ఆయన ఒక నివేదిక సిద్ధం చేసినట్లు తెలుస్తున్నది. జలయజ్ఞంలో ఏమి జరుగుతున్నది, ఎవరెవరి ప్రమేయం వున్నది, అధికారుల పాత్ర ఏమిటి, ఏయే ఎమ్మెల్యే కాంట్రాక్ట్ పనులు తీసుకున్నాడు వంటి వివరాలన్నీ ఈ నివేదికలో పొందుపరుస్తున్నారట. మొత్తం సమాచారం సోనియా గాంధీకి విన్నించాలన్నది ఆయన ప్రయత్నం.

జైపాల్‌రెడ్డి

మొదటి పేజీ కొరవ

అడ్డం పెట్టారట. మీ పేరు లిస్టులో లేదు, కాబట్టి మీరు విఐపి లాంజ్‌లోకి వెళ్లడానికి లేదు అని అభ్యంతరం చెప్పారట. ఆ మాట వినగానే ఖంగుతిన్నారట ఆయన. అయితే ఇటువంటి చిల్లర వ్యవహారాలను పెద్దది చేసి, రచ్చకెక్కే తత్వం లేని పెద్దమనిషి కాబట్టి, ఒక్క నిమిషం అసహనంగా తల ఊపి, సెక్యూరిటీ వారితో మాట మాత్రం కూడా మాట్లాడకుండా అక్కడ నుంచి ప్రక్కకు తప్పుకున్నారట. అప్పటికి సర్దుకపోయినా, జైపాల్‌రెడ్డిని ఈ సంఘటన చాలా బాధ పెట్టిందని; కావాలనే తనను అవమానించారని ఆయన మథన పడుతున్నారని చెప్తున్నారు. ఈ విషయం ఢిల్లీ పెద్దలకు ఫిర్యాదు చేయాలన్న ఆలోచన కూడా వుందని వార్త.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు



కీ॥శే॥ మాగుంట సుబ్బరామరెడ్డి గారు
మాజీ పార్లమెంటు సభ్యులు




శ్రీమతి సోనియాగాంధీ
ఎఐసిసి అధ్యక్షురాలు

రాజీవ్‌గాంధీ అడుగుజాడల్లో పయనిస్తూ ఇందిరమ్మ కలలు పండిస్తున్న మన ప్రియతమ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీకై అహర్నిశలు కృషి చేస్తున్న **శ్రీమతి సోనియాగాంధీ** గారికి,

ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం అహర్నిశలు పాటుపడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్న రైతు బాంధవుడు, జలయజ్ఞ ప్రదాత, మన ప్రియతమ ముఖ్యమంత్రి **డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి** గారికి

కావలి నియోజకవర్గ ప్రజలకు


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు



మాగుంట శ్రీనివాసులురెడ్డి
ఎం.పి.ఒంగోలు

మాగుంట పార్వతమ్మ
శాసనసభ్యురాలు, కావలి





డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.